తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎల్ ఐసీ ఊపిరి తీసేస్తారా?

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి)లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వజూపుతుంది. ఇదే జరిగితే, సంస్థ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)లో విదేశీ పెట్టుబడిదారులు కూడా పాల్గొనే వీలు కలుగుతుంది. ఎల్ఐసిలో ఎఫ్‌డిఐ అనుమతికి సంబంధించిన ప్రతిపాదనపై ఆర్థిక సేవల విభాగం, పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపవ్) గతంలో చర్చలు కూడా జరిపాయి. ఎల్ఐసిలో ఎక్కువ వాటాను ఒకటే విదేశీ పెట్టుబడి సంస్థ కొనుగోలు చేసేలా వీలు కల్పించడమే ఈ చర్చల సారాంశం. ఇప్పటికే దేశీయ బీమా రంగంలో 74 శాతం వరకు ఎఫ్‌డిఐకి నేరుగా అనుమతి ఉంది. కానీ ఈ నిబంధన ఎల్ఐసికి వర్తించదు. ఎందుకంటే ప్రజల చిన్న మొత్తాల పొదుపును ప్రీమియంల రూపంలో సమీకరించి, తద్వారా దేశ సర్వతోముఖాభివద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఎల్ఐసిని పార్లమెంటు చట్టం ద్వారా 1956లో ఏర్పరిచారు కాబట్టి. అలాంటి ఎల్ఐసిలోకి ఎఫ్‌డిఐలను అనుమతిస్తే అతి పెద్ద విదేశీ పెన్షన్ ఫండ్‌లు, బీమా సంస్థలు దేశంలోనే అతి పెద్ద ఐపిఒగా భావిస్తున్న ఎల్ఐసి పబ్లిక్ ఇష్యూలో పాల్గొనే వీలుంటుంది. ఇది దేశ ప్రజలకు ప్రమాదకరమైనప్పటికీ బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం ఎల్ఐసిలో వాటాలను విక్రయించడానికే వాణిజ్యం, పరిశ్రమల శాఖ ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) విధానాల సవరణకు నడుం బిగించింది. బీమా రంగానికి చెందిన ప్రస్తుత విధానాలు ఎల్ఐసి డిజిన్వెస్ట్‌మెంట్‌కు అనుమతించవని, దీంతో మార్గదర్శకాలను సవరించాల్సిందేనని, వెరసి ఎఫ్‌డిఐ విధానాలు మరింత సరళీకరించి వీలైనంత త్వరగా సవరించిన విధానాలను ప్రకటిస్తామని పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటి) కార్యదర్శి అనురాగ్ జైన్ ప్రకటించారు. ఎల్ఐసి ప్రత్యేక చట్టంలో విదేశీ పెట్టుబడులకు అవకాశం లేదు కాబట్టే ఐపిఒను పూర్తి చేసి దాని ద్వారా నిధుల సేకరణతో ఎల్ఐసిలో వాటాలు ఉపసంహరించుకోవాలనేదే కేంద్రం ఎత్తుగడ. అందుకోసమే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొచ్చే ప్రక్రియను మొదలు పెడుతున్నాయి. ప్రస్తుతం ఎల్ఐసి చట్టం ప్రకారం దేశీయ ఇన్వెస్టర్లు మాత్రమే ఆ సంస్థలో వాటాల కొనుగోలుకు నిబంధనలు పర్మిట్ చేస్తున్నాయి. బీమా రంగంలో 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లకు అనుమతులు ఉన్నా ఎల్ఐసికి ఈ నిబంధనలు వర్తించవు గాబట్టి ఇన్వెస్టర్లను అనుమతించడానికే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొస్తున్నారు. ఇలా ఎల్ఐసి చట్టాన్ని సరళతరం చేస్తే విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టొచ్చు. ప్రస్తుతం ఉన్న ఎఫ్‌డిఐ పాలసీ ప్రకారం దేశీయ బీమా రంగంలో నేరుగా 74 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తారు. అయితే ప్రత్యేక చట్టం కింద ఎల్ఐసి ఉన్నందున ఈ నిబంధనలు దానికి వర్తించవు. ఈ నేపథ్యంలోనే దేశ చరిత్రలోనే అతి పెద్దది కానున్న ఎల్ఐసి ఐపిఒ ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వ శాఖలు చురుగ్గా చర్యలు చేపట్టి జయప్రదంగా ఎల్ఐసి ఐపిఒ ముగియడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఎల్ఐసిని లిస్టింగ్ చేసే ప్రక్రియలో భాగంగా ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న దీపంకు సలహాదారులుగా డెలాయిట్ కంపెనీ, ఎస్‌బిఐ కాప్స్ కంపెనీలను నియమించింది. ఎల్ఐసి నిజ విలువ మదింపు చేయడానికంటూ మిల్లిమాన్ కంపెనీని కూడా నియమించింది. అంతిమంగా ఎల్ఐసిలో వాటాలు అమ్మి ఆర్థిక లోటును పూడ్చుకునే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. అయితే ఇక్కడ మనం ఆలోచించాల్సిన విషయమేమంటే మన దేశ బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని పెంచాల్సిన అవసరం ఏమాత్రం లేదు. ఎందుకంటే ఐఆర్‌డిఎ చట్టం-1999 ద్వారా బీమా రంగంలో 26 శాతం విదేశీ ఈక్విటీని అనుమతించారు. తదనంతరం ఎఫ్‌డిఐ పరిమితిని 2015 సంవత్సరంలో 26 శాతం నుంచి 49 శాతానికి పెంచారు. ఇప్పుడు ఈ పరిమితిని 49 నుండి 74 శాతానికి పెంచి బీమా సంస్థలలో కూడా విదేశీ యాజమాన్యాన్ని అనుమతించాలనేదే కేంద్ర ప్రభుత్వ నాటకం. మన దేశ బీమా రంగంలోకి ప్రవేశించిన పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల విస్తరణ కోసం దేశం వెలుపల భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కొన్ని కార్పొరేట్ బీమా సంస్థలు ఇప్పటికే స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయ్యి, మార్కెట్ల ద్వారా మూలధనాన్ని సమీకరించే స్థితిలోనే ఉన్నాయి. కనుక దేశీయ బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల అవసరమే లేదు. ఒకవేళ బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులను ఎక్కువగా అనుమతిస్తే అవి దేశీయ పొదుపుపై పట్టు, నియంత్రణ సాధిస్తాయి. గతంలో ప్రపంచ వ్యాప్త అనుభవాలను బట్టి చూస్తే విదేశీ పెట్టుబడులు, దేశీయ పొదుపుకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని నిరూపితమైంది. ఇప్పటికే 49 శాతం పరిమితితో ఉండాల్సిన విదేశీ పెట్టుబడులు జీవిత బీమాలో 35.36 శాతం, సాధారణ బీమాలో 23.66 శాతంగా మాత్రమే ఉన్నాయి. అందువల్ల బీమా పరిశ్రమలో విదేశీ పెట్టుబడులను 49 శాతం నుంచి 74 శాతానికి పెంచడానికి ఎటువంటి హేతుబద్ధత లేదు. గత ఇరవై సంవత్సరాల కాలంలో ఇప్పటి దాకా ఎఫ్‌డిఐ ల ద్వారా దేశ బీమా రంగంలోకి వచ్చిన రూ. 10 వేల కోట్ల పెట్టుబడులలో అధిక భాగం స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికే ఉపయోగించారు తప్ప దేశంలో మౌలిక వసతుల కల్పన కోసం ఏ మాత్రమూ ఉపయోగపడలేదు. ఇప్పటి వరకూ లిస్టింగ్ అయిన ప్రైవేటు బీమా కంపెనీల బ్యాలెన్స్ షీట్లు చూస్తే, దేశ నిర్మాణం, మౌలిక వనరుల ప్రయోజనాల కోసం అవి పెట్టిన పెట్టుబడులు నామమాత్రమే అని అర్థం అవుతుంది. కాబట్టి బీమా రంగంలో ఎఫ్‌డిఐలను పెంచడం, విదేశీ యాజమాన్యాన్ని అనుమతించడం లాంటి నిర్ణయాలన్నీ భారతదేశంలోని ప్రజల విలువైన పొదుపును విదేశీ శక్తుల చేతికి అప్పగించడమే అవుతుంది. ఇక్కడ మరో ప్రమాదకరమేంటంటే ఎల్ఐసిలో వాటాల అమ్మకం పేరుతో ప్రభుత్వ పెట్టుబడుల్ని ఉపసంహరించడమంటే అది ప్రైవేటీకరణ దిశగా వేస్తున్న తొలి అడుగే. ప్రజల సొమ్ము ప్రజల సంక్షేమానికే అనే లక్ష్యంతో నాటి నుండి నేటి వరకు విజయవంతంగా ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న ఎల్ఐసి ఒక పారదర్శక సంస్థ. ఇది ప్రతి నెలా రెగ్యులేటర్ ఐఆర్‌డిఎ కి తన పని తీరు నివేదికలను సమర్పించి పార్లమెంట్ పరిశీలనకు తన జమ, ఖర్చులు, ఎకౌంట్ పుస్తకాలను పెడుతుంది. మరి ఇంత పారదర్శకంగా ఈ సంస్థ పని చేస్తున్నప్పుడు ఇంకేం పారదర్శకత కావాలి? భారత ఆర్థిక వ్యవస్థలో ప్రతి సంవత్సరం రూ. 3.5 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్లు వరకు నిధులను పెట్టుబడులుగా పెట్టగల ఎల్ఐసి సంస్థకు నిధుల కోసం మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేదు. ఎల్ఐసిలో వాటాలను అమ్మే అవసరం లేకుండానే, ఆ లక్ష్యాన్ని మించి మరీ నిధులు సమకూరే అవకాశం ఉంది. ఐఆర్‌డిఎఐ నిబంధనల ప్రకారం ఉండాల్సిన సాల్వెన్సీ మార్జిన్ నిధులు, ఎల్ఐసి వద్ద సుమారు లక్షన్నర కోట్ల రూపాయల వరకు ఉన్నాయి. కాబట్టి ఒక్క శాతం వాటా కూడా అమ్మాల్సిన అవసరమే లేదు. పాలసీదారులకు భారంగా మారిన 18 శాతం జీఎస్టీని వెంటనే తొలగించాలి. ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80సి ప్రకారం పిఎఫ్, పాలసీలు, ఇంటి రుణంపై వాయిదాలు, పిల్లల చదువులకయ్యే ఖర్చులు మొత్తం అన్నీ కలిపి ఉన్న ఒకటిన్నర లక్షల రూపాయల పరిమితిని గుదిబండలా మారుతోంది.

# నేడే ఈద్-ఎ-మిలాద్ ప్రత్యేకం

**- ముస్లిం సోదరులకు కు ఈద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు.**




ఇస్లాం చివరి ప్రవక్త మహమ్మద్ జన్మదినం సందర్భంగా నేడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలందరూ ఈద్ ఎ మిలాద్ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. దీనినే ఈద్ మిలాద్ ఉన్ నబి అని కూడా పిలుస్తారు. ఇస్లాం మతానికి చెందిన ఆరాధ్య గురువు అయిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ వేడుకను జరపుకుటారు. ఇస్లామిక్ క్యాలెండర్ లో మూడవ నెలలో ఈ పర్వదినాన్ని చేసుకుంటారు. ఈ రోజు ముస్లిం అనుచరులంతా మసీదులలోకి వెళ్లి పవిత్ర అల్లా కృపకు పాత్రులవుతారు. నిష్టతో ప్రార్థనలు చేస్తారు. అక్కడే ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకుంటారు. దైవ ప్రవక్త అయిన మహమ్మద్ (అబూ అల్ ఖాసిమ్ మహ్మద్) సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో క్రీస్తు శకం 571 ఏప్రిల్ 22న జన్మించారు. ఆయన తండ్రి అబ్దుల్లా.. తల్లి బీబీ అమీన్. మహ్మద్ చిన్న వయసులోనే తల్లి పరమపదించారు. వారిది ఇస్లాంలో ప్రసిద్ధమైన ఖురైశ్ వంశం. చిన్న వయసులోనే తన బాబాయితో కలిసి వ్యాపార పనుల నిమిత్తం సిరియా వెళ్లిన మహమ్మద్...

పాతికేళ్ల వయసులోనే తన కన్నా పదిహేనేళ్లు పెద్దదైన హజ్రత్ ఖదీజాను వివాహం చేసుకుని.. స్త్రీ జనోద్ధరణకు శ్రీకారం చుట్టారు. కానీ మక్కా నగర ప్రజలు మాత్రం ఆయన సందేశాలను, ఉద్యమాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన అనుసరిస్తున్న విధానాలపై, మహ్మద్ అనుయాయులపై దాడులకు సైతం దిగారు. అదే ప్రజలు తీవ్రమైన కరువు కోరల్లో చిక్కుకున్నప్పుడు వారికోసం ధన, ధాన్య రాశులను పంపించిన గొప్ప కరుణా మయుడాయన మహ్మద్ ప్రవక్త చాలా నిరాడంబర జీవితం గడిపారు. అందరితో సమానంగా వ్యవహరించే వారు. తన పనులు తానే చేసుకునేవారు. ముస్లిం మతంలో గొప్ప సంస్కరణలు చేపట్టారు. సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ఆయన చాలా కృషి చేశారు. పేద వారి పట్ల ఆయన దయా నిరతితో ఉండాలని చెప్పేవారు. అవసరార్థుల కోసం సేవ చేయడానికంటే మించిన దానం ఏదీ లేదనే వారు. సత్ ప్రవర్తనే మానవాళిని ముక్తి మార్గంలో నడిపిస్తుందని బోధించారు. సాటి మానవుల పట్ల ప్రేమగా వ్యవహరించాలని ఆయన ఉపదేశించేవారు. తన చిన్నతనం నుంచి మహ్మద్ ప్రవక్తకు దైవచింతన ఎక్కువ. రేయింబవళ్లు దైవ నామస్మరణలోనే గడిపేవారు. ఆయన ఇతర మతాలలోని లోపాలను వెతకలేదు. తాను అనుసరిస్తున్న మతంలో ఏదైనా తప్పులు ఉంటే మాత్రం వాటిని సరిదిద్దుకోవాలని, మానవాళి సంక్షేమం కోసం వాటిని సంస్కరించుకోవాలని బోధించేవారు. మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులుండాలని చెప్పేవారు. తన కుమార్తె అయిన హజ్రత్ ఫాతిమాకు ఉన్నత విద్య అందించారు. అలాగే తల్లిదండ్రులు తమ సంతానాన్ని ప్రేమించి..వారికి మంచి విద్యాబుద్ధులు చెప్పించడం, ఆ పిల్లలను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడం వారి బాధ్యతగా స్వీకరించాలని ప్రవక్త చెప్పేవారు. పౌర హక్కుల విషయంలో ఏ మతంవారైనా.. అంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి గనకే..ఆయన పుట్టిన రోజున ముస్లిం సమాజం వేడుక చేసుకుంటున్నది. కిరీటం లేని చక్రవర్తిగా ఎదిగిన మహమ్మద్ ప్రవక్త.. మరణించిన రోజు ఆయన ఇంట్లో దీపం వెలిగించడానికి నూనె కూడా లేదు. కానీ ఆయన బోధనలు, చూపిన బాట మాత్రం నేడు మానవాళిని నడిపిస్తున్నదనడంలో ఏమాత్రం సందేహం లేదు. ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రపంచం శాంతి సౌభాగ్యాలతో తులతూగాలని ప్రతి ముస్లిం ప్రార్థించడం గమనార్హం. ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా రాత్రిళ్లు ఆధ్యాత్మిక సభలు, నాతియాకలామ్ (ప్రవక్త కీర్తనలు) నిర్వహిస్తారు. వేకువ జామున నమాజ్ తర్వాత బార్మి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇది మత సామరస్యానికి నిదర్శనం.




# పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సమీక్ష

**- సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ అబ్జర్వర్లు**




పెబ్బేరు, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నేడు ఏఐసీసీ అబ్జర్వర్లు మంజుల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవగా, విశిష్ట అథితులుగా మొగిలి సత్యారెడ్డి, గద్వాల్ ఇంచార్జ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ యాదవ్, డిసిసి అధ్యక్షుడు పాల్గొనగా, వారు మాట్లాడుతూ పార్టీ బూత్ స్థాయిలో అవలంబించవలసిన విధివిదనాలు శ్రీమతి సోనియాగాంధీ విజయభేరీ సభ తుక్కుగుడాలో ప్రకటించిన ఆరు. గ్యారెంటీల ను ప్రజలకు చేరవేయలని, ప్రతి ఒక్క కార్యకర్త రాబోయే మూడు నెలలు కష్ట పడి పార్టీ అ ధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పెబ్బేరు మండలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళ కిసాన్ యూత్ ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, గ్రామ అధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ ప్రెస్ మీట్ లో పాల్గొన్న దండెం రాంరెడ్డి





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై జరిగిన ప్రెస్ మీట్ లో ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మనిక్ రావు ఠాక్రే, సిఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఏఐసీసీ సెక్రెటరీ చల్ల వంశీ చంద్ రెడ్డి తో కలిసి ఇబ్రహీంపట్నం టీపీసీసీ కార్యదర్శి ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కరించాలి

**- లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తాం**

**- ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు**




దేవరకొండ, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): డిండి మండల ఎంపీడీవో కార్యాలయం ముందు గత 8 రోజులుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమ్మె చేస్తా ఉంటే ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా వారిపై సవతి తల్లి ప్రేమను చూపుతోందని డిమాండ్ చేశారు. గత 24 సంవత్సరాల నుండి పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేస్తూ వారికి కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలల పెండింగ్ బకాయిలను ఇవ్వాలని, అక్రమ తొలగింపు ఆపాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి వారికి ఉద్యోగ భద్రత ఇస్తూ, కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కేరళ ప్రభుత్వం ఇస్తున్నటువంటి రోజువారి జీతం 600 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలని, ఇవ్వని పక్షంలో అసెంబ్లిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుషిపాక లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, రామావత్ జవహర్ లాల్, పరమేష్, ఆ సంఘం మండల అధ్యక్షులు బల్మూరి లక్ష్మయ్య, గాయాల పద్మ, లక్ష్మి, జంగమ్మ, అంజలి, బాబు, అలివేలు గెలవమ్మా, శారద, సుందరమ్మ, సునంద, నారమ్మ, లక్ష్మమ్మ, తదిరులు పాల్గొన్నారు.

# రాజపేట పట్టణ విద్యార్థి విభాగం, సోషల్ మీడియా, మహేంద్ర యువసేన యూత్ కమిటీల ఏర్పాటు







రాజాపేట, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): రాజాపేట పట్టణ విద్యార్థి విభాగం, సోషల్ మీడియా, మహేంద్ర యువసేన నూతన కమిటీల ఏర్పాటును మండల యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, బిఆర్ఎస్వి అధ్యక్షుడు భగత్ సింగ్, మహేంద్ర యువసేన అధ్యక్షులు బిల్లకుదురు రాజు, సోషల్ మీడియా అధ్యక్షులు గంధ మల్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా కోటోజు శ్రవణ్ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడు కర్రే కనకయ్య, మహేంద్ర యువసేన అధ్యక్షులుగా సిరిపంగ మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లా విజిలెన్స్ సందిల భాస్కర్ గౌడ్, మండల నాయకులు ఎర్ర గోగుల జస్వంత్, గుర్రం నరసింహులు, బెడిదే వీరేశం, ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కటకం స్వామి, రేగు సిద్ధులు, గజ్జెల రాజు, ఎర్రగోకుల రాజు, రాగీరు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక కేసీఆర్ వివేకం మంచి బుద్ధి ప్రసాదించు అంగన్వాడీలు

**- 17వ రోజు అంగన్వాడీలు వినూత్న నిరసన**

**- సీఐటీయూ**





నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): స్వామి వినాయక కేసీఆర్ కు మంచి బుద్ధి ప్రసాదించి మా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి కోరారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 17వ రోజుసమ్మె లో భాగంగా అంగన్వాడి ఉద్యోగులంతా తమ తమ నివాస ప్రాంతాలలో కొలువుదీరిన వినాయకుడి కి పూజ చేసి కేసీఆర్ కు జ్ఞానోదయం కలిగించి అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసే విధంగా చూడమని వేడుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ ప్రాజెక్టులో పని చేస్తున్న మాకు గౌరవ వేతనాల పేరుతో అతి తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. పేద పిల్లల కు పౌష్టికాహారం అందిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి వారధిగా పనిచేస్తున్న మమ్ములను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆలోపు కనీస వేతనం రూ.26000/- పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, గ్రాడ్యుటి సౌకర్యాలు కల్పించాలని, ఐసిడిఎస్ పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి నిరుపేదలకు పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వివిధ వార్డుల లో వేరువేరుగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీమ్, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివొజు సైదాచారి, ప్రాజెక్టు నాయకులు పాదూరి లక్ష్మీ, ప్రమీల, రేణుక, పెండెం యాదమ్మ, ప్రకృతాంబ, కళ్యాణి, సముద్రమ్మ, జ్యోతి, మనిరూప, సరిత, సునీత, విజయ, సుమతి, రత్నమాల, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర

**– సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్**



తుర్కపల్లి, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు 17వ రోజు సమ్మె సందర్భంగా సంఘీభావం తెలియజేసి వారికి మద్దతుగా తుర్కపల్లి మండల కేంద్రం నుండి వెంకటాపురం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు గ్రాట్యుటీ అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని బేఖారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్వాడి లకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను టీచర్స్ కి పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రకు మద్దతుగా రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జ్యోతి, శ్యామల, పి సునీత, స్వరూప, కే.సుజిత, లావణ్య, రజిని, భాగ్య, స్వప్న, క్రాంతి జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలలో కొలువైన గణనాథులు

**– పూజలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఇంజాపూర్ ఇందిరమ్మ కాలనీ, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం, పెద్ద అంబర్ పేట గ్రామం తట్టి అన్నారం, హౌసింగ్ బోర్డ్ కాలనీ తదితర ప్రాంతాలలో నెలకొల్పిన గణనాథులను ఇబ్రహీంపట్నం టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్స్ పసుల రాజేందర్ ముదిరాజ్, పందుగల జయశ్రీ రాజు, దేవిడి వేణుగోపాల్ రెడ్డి, కందాడి అనుపమ సుప్రసేనారెడ్డి తో పాటు కోఆప్షన్ సభ్యులు శంకరయ్య గౌడ్, స్థానిక కాంగ్రెస్ యువజన ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాలనీ పెద్దలు, తధితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఐటి హబ్ ఏర్పాటు చేయాలి

**– బీజేవైఎం నాయకులు, బిజెపి ఐటీ సెల్ కో- కన్వీనర్ సుదగాని ఉదయ్ కిరణ్**




భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని బీజేవైఎం నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్ రాష్ట్ర ఐటీశాఖ మంత్రివర్యులు కేటీఆర్ ను కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది యువత హైదరాబాద్ లో ఉన్నటువంటి ఐటీ కేరిడార్ లో ఉద్యోగాల కొరకు ప్రయాణాలు చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని, అక్కడ నివానం ఉన్నట్లయితే అధిక ఖర్చులతో ఇబ్బందులు ఏదురుకుంటున్నారని ఉదయ్ కిరణ్ అన్నారు. ఈ ప్రాంతంలో హైట్ ఏర్పాటు చేసినట్లయితే వారంతా ఇక్కడే ఉపాధి చేసుకునే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జిల్లాలలో ఏ విధంగా ఐటీ హబ్ లను ఏర్పాటు చేస్తుందో అదే విధంగానే యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కూడా ఐటీ హబ్ ను ఏర్పాటు చేసినట్లయితే ఈ జిల్లా యువతకు మేలు చేసిన వారు అవుతారని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంత యువకులు ఎంతో చైతన్యంతో ఉద్యమంలో ముందుండి నడిచారని అదేవిధంగా ఇక్కడ యువతను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం కూడా ఉందని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఐటి హద్దులు ఏర్పాటు చేసినట్లయితే ఆలేరు నియోజకవర్గం, భువనగిరి నియోజకవర్గం మరియు మోత్కూరు, చౌటుప్పల్ రామన్నపేట, మరియు జగదేపూర్ ఇలా జిల్లా కేంద్రం చుట్టుపక్కల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉదయ్ కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు.

# షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు వర్గీకరణ సాధనకై డిమాండ్

**– ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మీసాల నాగరాజు మాదిగ**

**– చలో షాద్ నగర్**




వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): అక్టోబర్ 4నుండి నవంబర్ 4 వరకు అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు ఎమ్మార్పీఎస్ మాదిగల విశ్వరూప తలపెట్టిన పాదయాత్ర ను విజయవంతం చేయటానికి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్ అనుబంధ శ్రేణులులతో భవిష్యత్ కార్యాచరణ దిశ నిర్దేశం చేయుటకు ముఖ్య అతిథులు మందకృష్ణ మాదిగ హాజరవుతారు. ఈ మధ్య సుప్రీం కోర్టు లో మెన్షన్ చేసిన విషయం ద్వారా త్వరగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పరిష్కార మార్గం చూపాలని, బీజేపి కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఎమ్మార్పీఎస్ అనుబంధాల సంఘాల సమన్వయకర్త కొమ్ము చేనకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎమ్మెసెఫ్ జిల్లా అధ్యక్షులు గట్టిమిది కురుమయ్యా మాదిగ, వీపనగండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను మాదిగ, చెన్నారం గ్రామం అధ్యక్షులు విష్ణు మాదిగ, నాగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# 17వ రోజు చేరిన అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటి జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): అంగన్వాడీ టీచర్స్ సమస్యల పరిష్కారం కొరకు యాచారం తహశీల్దార్ కార్యాలయం ముందు 17వ రోజు నిరవధిక సమ్మె కొనసాగుతుంది. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా యాచారం మండలంలో సంబంధించిన అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కొరకు నిరవధిక సమ్మె 17వ రోజు కు చెరుకుంధి.ఈ సమ్మె సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ ను ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు, కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు హెల్పర్స్ కు 5 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని, ఇలా 25 ప్రధానమైన డిమాండ్లతో సమ్మె కొనసాగుతోంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వము ఎన్నో ఏళ్లుగా అంగన్వాడీ ఉద్యోగుల పట్ల మొండి వైఖరి వ్యవహరిస్తుందని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమించేలా సహకరించాలని, ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, అంగన్వాడి టీచర్ల ఆయాల నాయకులు యాదమ్మ, అండాలు, ప్రేమలత, విజయలక్ష్మి, పద్మ, చాంద్ సుల్తానా, విమల, రమణ సుజాత, తధితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నీలి గర్జన ను విజయవంతం చేయండి

***– నకిరేకల్ నీలి గర్జన పోస్టర్ ఆవిష్కరించిన మేడి ప్రియదర్శిని***




నకిరేకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): బిఎస్పి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో జరిగే నకిరేకల్ నీలి గర్జన పోస్టర్ బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం నాడు అమరుడైన శ్రీకాంతాచారి బహుజనుడు అని నీలి కండువాను రెపరెపలాడించిన వీరుడని అన్నారు. నీలి కండువా రాకతోనే రాష్ట్రంలో 30 లక్షల మందికి ఉపాధి దొరికిందన్నారు. ప్రజలను ద్వేషించకుండ పాలన చేస్తున్నారని, నీలి కండువా రాకతోనే అన్ని కులాల, మతాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం బహుజనులకు అభివృద్ధి ఫలాలు దక్కేలా బహుజన్ సమాజ్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. నీలి కండువా అమ్ముడుపోని మడమతిప్పని త్యాగనిరతి గల పార్టీ అని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రగతి భవన్ పై నీలి కండువా ఎగరవేయడం ఖాయమన్నారు. ఏనుగు గుర్తును గ్రామగ్రామాన అన్ని వర్గాల వారికి చేరువ చేయాలని కార్యకర్తలను కోరారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ఆయన ప్రశ్నించారు. ఓట్లు మావే సీట్లు మావే అని కార్యకర్తలతో కలిసి నినాదాలు చేశారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలో అక్టోబర్ 5వ తేదీ ఉదయం 11 గంటలకు లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగే మార్పు కోసం నకిరేకల్ నీలి గర్జన ముఖ్య కార్యకర్తల సమావేశం ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, మల్లేష్, వినయ్ యోగి, సంతోష్, మల్లికార్జున్ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

**– కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**– టీయూడబ్ల్యూజే (హెచ్ 143) వినతికి స్పందించిన కలెక్టర్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(తీన్మార్ న్యూస్): జిల్లాలోని 17 మండలాల్లో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ 10 రోజుల్లోగా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశం హాల్లో జరిగిన అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణలు జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ స్పందించి పది రోజుల్లోగా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ నియామకం

**– తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన శివంత్ రెడ్డి**




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ను నియమించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ గా శివంత్ రెడ్డిని నియమితులయ్యారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు బుధవారం శివంత్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివంత్ రెడ్డి మాట్లాడుతూ తనను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ఛైర్మన్ గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన మాట్లాడుతూ వినయోగదరులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండటానికి సమాచారం అందచేయడం, విషయ పరిజ్ఞానం కలిపించడం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎవరి సమస్యను వారు పరిష్కరించుకునే విధంగా అవగాహన కలిపించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈరోజు నిత్యావసర వస్తువుల ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారని అలాంటి వారిపై కూడా మేము ఉక్కుపాదం మోపి, వినియోగదారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను మనస్సాక్షిగా నిర్వహిస్తామన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు కు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా ఎన్ సీఆర్ సీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ఛైర్మన్ గా నియమించబడిన శివంత్ రెడ్డికి పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి శివరాం రెడ్డి


***– గణేశునికి ప్రత్యేక పూజలు***



రాజాపేట, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం గాంధీ చౌరస్తా వద్ద గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం మండల ఆర్యవైశ్య శాశ్వత గౌరవ అధ్యక్షులు పులిగిల్ల నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో యాదాద్రి ఏసిపి శివరాం రెడ్డి, స్థానిక ఎస్సై సుధాకర్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు వైరాగ్యం శర్మ ఏసిపి, ఎస్సై ని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏసీపీ శివరాం రెడ్డిని, ఎస్ఐ సుధాకర్ రెడ్డిని ఆర్యవైశ్య గౌరవాధ్యక్షులు పులిగిల్ల నరసింహులు, నంగునూరు ప్రభాకర్, మండల ఆర్యవైశ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాం రెడ్డి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పులిగిల్ల నరసింహులు నీ అభినందించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ జ్యోతి, నంగునూరు ప్రభాకర్, బేజుగం సంతోష్ కుమార్, నంగునూరు కృష్ణ, సందిలా భాస్కర్ గౌడ్, గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు, గంధ మల్ల సురేష్, ఎర్ర గోకుల రాజు, నంగునూరు అక్షయ్ బిజిగం వినీత్, బల్ల వినీత్, ఎక్కలదేవి సాయి, బెజగం సాయి, తిప్పనబోయిన ఉదయ్, హోటల్ ప్రసాద్, వెంపటి రాజేష్, భోగ సాయి నికిత్, బిజిగం వినయ్, కాసోజు శివ, పట్టణ ఆర్యవైశ్యులు, పట్టణ వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల 3వ రోజు నిరవధిక సమ్మె

**– పాల్గొన్న సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్ చందు నాయక్**





యాచారం, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఎస్ చందు నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18000/- పెంచి ఫిక్స్ వేతనం నిర్వహించాలని, టిబి స్కూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని, టిబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, తగ్గించాలని విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆశ వర్కర్లు ముక్తా బాయ్, స్వరూప, శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష, జంగమ్మ, మమత, ముక్తాబాయి, బాలమ్మ, సువర్ణ, నరసమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమాదేవి, మంజుల, సరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేవి, బాలమని, శోభారాణి, గిరిజ, సువర్ణ, రాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లిలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం



దామరచర్ల, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): దామచర్ల మండల పరిధిలోని వాడపల్లి గ్రామం నందు స్వచ్ఛతహి సేవ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వాడపల్లి యందు శివాలయం గుడి, కృష్ణనది పరిసర ప్రాంతంలో శ్రమదానం కార్యక్రమము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో ఎంపీపీ నందిని రవితేజ, జడ్పిటిసి లలిత హాతిరం, సర్పంచు కొందుటి మాధవి సిద్దయ్య, ఎంపీటీసీ కే.అనంత లక్ష్మి శ్రీనివాస రెడ్డి, ఎంపీడీఓ జానయ్య, ఏపిడి నాగయ్య, ఎస్యమ్బి జిల్లా కో ఆర్డినేటర్ శంకర్ బాబు, యం. డి.మోహిద్, ఎంపీఓ మోహ్సిన్ బిన్ అహ్మద్, ఏపీవో నాగేశ్వర రావు, ఏపీఎం దిలీప్ కుమార్, సమభావన సంఘం, మహిళలు మరియు గ్రామ ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.


# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు



**– పూజల్లో పాల్గొన్న యూత్ సభ్యులు**

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): గణనాథులు భూమండలానికి విచ్చేసిన వేళ, నవరాత్రి లో పూజలు అందుకుంటు న్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో గణపయ్య మాలధారణ స్వీకరించి పూజలు నిర్వహిస్తున్నారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన గణపయ్య కుడివైపు హనుమాన్, ఎడమవైపు రామమందిర్ ఉ ఒడడం భక్తులను ఆకర్షిస్తుంది. రాత్రి సమయంలో మహిళలు కోలాటం మరియు బుడ్డెమ్మలతో, ఆటపాటలతో నవరాత్రులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**– పాల్గొన్న హరి శంకర్ గౌడ్**

ఆలేరు, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): స్వాతంత్ర సమరయోధుదు, సంఘ సేవకులైన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బిజెపి అధ్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, కౌన్సిలర్ సంఘ భూపతి, బొమ్మలరామారం మండల బిజెపి అధ్యక్షులు ఆనంద్, నాయకులు బందెల సుభాష్, కటకం రాజు, సుదగాని ఉదయ్ కిరణ్, పత్తి రాములు, పూల హనుమంత్, బాలరాజు, చింతకింది కీర్తి, విజయ, తదితరులు ఉన్నారు.

# అక్టోబర్ 1న మహబూబ్ నగర్ లో మోడీ బహిరంగ సభ

**– విజయవంతం చేయాలనీ పిలుపు**

**– బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): అక్టోబర్ 1న మన ప్రియతమా నేత నరేంద్ర మోడీ మహబూబ్ నగర్ లో పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. మహబూబ్ నగర్ లో జరిగే సభకు వనపర్తి పట్టణంలో 33 వార్డులో నుంచి పెద్ద సంఖ్యలో జనాన్ని తరలించాలని, సభ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలను జన సమీకరణ చేయాలని వారణాసి కల్పన కోరారు. నరేంద్ర మోడీ ప్రపంచం మన గొప్ప నాయకుడని ఇలాంటి నాయకుడు మన పాలమూరుకు వస్తున్న సందర్భంగా సభ విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన కోరారు.

# "సిడిపిఓ సూపర్వైజర్లు సమ్మె విచ్చిన్నానికి ప్రయత్నిస్తే వారి బండారం బయటపెడతాం

**– న్యాయమైన అంగన్వాడీల కోరికలు నెరవేర్చాలి**

**– భారతీయ జనతా పార్టీ**



రాజాపేట, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): రాజాపేట తహశీల్దార్ ఆఫీస్ ముందు బుధవారం 17వ, రోజు సమ్మెలో భాగంగా ముందుగా అంగన్వాడి సమ్మె శిబిరం వద్ద భిక్షాటన చేశారు. మద్దతుగా మద్దతుగా రాజపేట మండల ఎంపీపీ గోపగాని బాలమణి యదగిరిగౌడ్ మద్దతు తెలిపారు. న్యాయమైన అంగన్వాడి డిమాండ్స్ అన్ని కూడా తన వంతు సహాయంగా సీఎం కేసీఆర్ కి తన తరపున విన్నవించు కుంటానని అంగన్వాడీ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఆనంతరం బిజెపి పార్టీ తరపున రాష్ట్ర జిల్లా ఉపాధ్యక్షులు గౌడ్, మండల అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు లు, బిజెపి కార్యవర్గ సభ్యులు అందరూ కూడా అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని తెలిపి ముఖ్యంగా గ్రామాలకి తొలి అధికారి అంగన్వాడి టీచర్ అన్నారు. గ్రామాల్లో ఏ సర్వే కూడా చేయలేరని చెప్పారు. అంగన్వాడీల డిమాండ్స్ అన్ని కూడా సరియైనయని వీటిని అన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని బిజెపి పార్టీ తరపున పార్టీ తరపున డిమాండ్ చేశారు. సమ్మెకు పూర్తి మద్దతుగా ఉంటామని బిజెపి నాయకులు హామీ ఇచ్చారు. సిడిపిఓ సూపర్వైజర్లు టీచర్లపై బెదిరింపు చర్యలకు పాల్పడితే అరాచకాన్ని బట్టబయలు చేస్తామని సభ ముఖంగా హెచ్చరించారు. అంగన్వాడీల తెరువు వస్తే వాళ్లకు పూర్తి మద్దతును ఇస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బూర్గు స్వప్న మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేరేవరకు సమ్మెను విరమించేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ భాగ్యలక్ష్మి, శోభారాణి, మాధవి, భూలక్ష్మి, దేవిక, చంద్రకళ, సుజాత, రజిత, ఆయాలు పాల్గొన్నారు.

## సర్వేయర్లు లేక.. భూకొలతలు పూర్తికాక

# పేరుకుపోతున్న దరఖాస్తులు..

జిల్లాలో భూములు సర్వే కోసం అన్నదాతలు ఏళ్లుగా అవస్థలు పడుతున్నారు.కాళ్లరిగేలా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. భూ వివాదం పరిష్కారం కావడం లేదు. అధికారులు అర్జీలు తీసుకోవడానికే పరిమితమవుతున్నారు. వేధిస్తున్న సర్వేయర్ల కొరత.. సమస్యను నానాటికీ పెంచుతోంది. దళితబస్తీలో ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో సమస్యలు అధికంగా ఉన్నాయి. గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములతోపాటు అసైన్డ్ భూముల్లోనూ ఈ సమస్య అధికంగా ఉంది. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలకు గాను 467 పంచాయతీల్లో 508 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇందులో దాదాపు 5.5 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. దళితబస్తీ పథకంలో జిల్లా వ్యాప్తంగా 7,400 ఎకరాల భూమిని అర్హులకు పంపిణీ చేశారు. తలమడుగు, తాంసి, జైనథ్, ఆదిలాబాద్, భీంపూర్ మండలాల్లోని ఈ పథక భూముల్లో సమస్య అధికంగా ఉంది. భూముల ధరలు ఆకాశాన్నంటుండటంతో ఊరూరా భూ వివాదాలు పెరిగాయి. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే లబ్ధిదారుల్లో ఈ సమస్యల దరఖాస్తులు అధికంగా ఉంటున్నాయి. వీటి పరిష్కారానికి సర్వేయర్లు సరిపడా లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 20 మంది సర్వేయర్లు ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మందితో నెట్టుకొస్తున్నారు. చాలా మండలాల్లో భూ సమస్యలు పరిష్కారం కావడంలేదు. ప్రతి మండలం నుంచి దాదాపు 50 నుంచి 60 దరఖాస్తులు రహదారులు, భూ కబ్జాలు తదితరాలు ఉంటున్నాయి.

తాంసి మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన ఓ రైతు తనకు సంబంధించి సాగు భూమిలో కొన్ని గుంటలను.. పక్క పొలానికి చెందిన వ్యక్తి కబ్జా చేశాడని ఆరోపించారు. బాధితుడు తన భూమి పూర్తిస్థాయిలో సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు దరఖాస్తు ఇచ్చారు.ˇహసీల్దార్ కార్యాలయానికి వచ్చే లబ్ధిదారుల్లో ఈ సమస్యల దరఖాస్తులు అధికంగా ఉంటున్నాయి. వీటి పరిష్కారానికి సర్వేయర్లు సరిపడా లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 20 మంది సర్వేయర్లు ఉండాల్సి ఉ ఒడగా.. కేవలం ఎనిమిది మందితో నెట్టుకొస్తున్నారు. చాలా



మండలాల్లో భూ సమస్యలు పరిష్కారం కావడంలేదు.పలుమార్లు ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సమస్యను పరిష్కరించాలని బాధితుడు వాపోతున్నారు. బోథ్ మండలం ధన్నూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు.. కొన్నేళ్లుగా సాగు చేస్తున్నారు.ˇహసీల్దార్ కార్యాలయానికి వచ్చే లబ్ధిదారుల్లో ఈ సమస్యల దరఖాస్తులు అధికంగా ఉంటున్నాయి. వీటి పరిష్కారానికి సర్వేయర్లు సరిపడా లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 20 మంది సర్వేయర్లు ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మందితో నెట్టుకొస్తున్నారు. చాలా మండలాల్లో భూ సమస్యలు పరిష్కారం కావడంలేదు.అయితే అటవీ అధికారులు ఇటీవల సాగవుతున్న భూమి అటవీశాఖకు సంబంధించినదని అడ్డుకున్నారు. ఆ భూములను సర్వే చేయించి న్యాయం చేయాలని బాధితులు మొరపెట్టుకున్నారు. అయినా ఫలితం లేదని వాపోతున్నారు. రైతులు సమస్యను జిల్లా ఉ న్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటికీ పరిష్కారం కాలేదు. తలమడుగుకు చెందిన ఆశమ్మకు దళితబస్తీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మూడు ఎకరాల సాగు భూమిని పంపిణీ చేసింది. ఇన్నాళ్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగు చేసుకుంటున్న ఆమెకు పక్క పొలం యజమాని తన పొలం పక్కనుంచి దారి ఇవ్వడం కుదరదని కర్రలు పాతారు. దీంతో సర్వేయర్లు ఆ స్థలాన్ని సర్వే చేశారు. సదరు భూ యజమాని కర్రలను తొలగించడంతో సమస్య పరిష్కారమైంది.

# సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

**డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**




ధర్మపురి, : రాష్ట్రంలో కొనసాగుతున్న సీఎం కేసీఆర్ పాలన నుంచి ప్రజలు విముక్తి పొందడం కోసం ప్రతి ఒక్కరం చేయి కలుపుదా మని డీసీసీ అధ్యక్షుడు, ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం లక్ష్మణ్‌కుమార్ హాత్ సే హాత్ జోడో అభియాన్‌ను పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతిని ధులు, నేతలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ నేతలు, కా ర్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆయన యాత్ర ని ర్వహించారు. దేవాలయం వద్ద నుంచి ప్రారంభించిన యాత్ర అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ బీ ఆర్ఎస్ బందిపోట్ల రాక్షస సమితిగా మారిందని ఆరోపించారు. సీఎం కేసీ ఆర్ దగా తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఎన్నిక ల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిన సీఎం కేసీఆర్‌ను గద్దె దించే వరకు ప్రజలు కాంగ్రెస్ పార్టీతో చేతులు కలపాలని అన్నారు. రాష్ట్రంలో భూకబ్జాలు పెరిగి, సంక్షేమ పథకాలకు నిధులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దళిత, గిరిజన, రైతు ల ను దగా చేసి రాష్ట్ర ప్రజలపై అప్పుల భారం మోపాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మొదటి రోజు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం హాత్ సే హాత్ జోడ్ అభియాన్ ముగించారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ కార్యవర్గ సభ్యులు సంగనభట్ల దినేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ మధు, కౌన్సిలర్లు నాగలక్ష్మి, సంతోషి, పద్మ, అరుణ,మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సింహరాజు ప్ర సాద్, మండల అధ్యక్షులు మొగిలి, పట్టణ అధ్యక్షులు తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా చేయాలి

కరీంనగర్ : నగరంలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రతిరోజు 66 మిలియన్ లీటర్ల నీటిని అందించాలని, ఇందుకోసం అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎల్ఎండీ సమీపంలోని మున్సిపల్ మంచినీటి శుద్దీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఎల్ఎండీలోని మంచినీటి నిలువలను, ఫిల్టర్‌బెడ్‌లోని సంపులు, మోటార్ల పంపుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. మూడురోజుల నుంచి నగరంలో నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, వచ్చే వేసవికాలంలో ప్రజలకు అందించే మంచినీటి సరఫరా ప్రణాళికపై చర్చించారు. ఎల్ఎండీలో నీటి నిలువలు తగ్గినప్పటికీ నగరంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మంచినీటిని సరఫరా చేసేందుకు ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండేళ్లుగా ముందస్తు ప్రణాళికలతో వేసవిలో శుద్ధి చేసిన మంచినీటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఎల్ఎండీలో 14 టీఎంసీల నీరు ఉందని, వేసవిలో



నీటి నిలువలు తగ్గిపోతాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని ఫిల్టర్ బెడ్స్‌లో మోటార్లు, స్పేర్ పంపులు, బూస్టర్ల వద్ద మోటారు పంపుసెట్లు, జనరేటర్లు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. అదనంగా మరో విద్యుత్ మోటారును తీసుకువచ్చి స్పేర్‌గా ఉ ంచుకోవాలని అన్నారు. సమావేశంలో కమిషనర్ సేవా ఇస్లావత్, ఎస్ఈ నాగమల్లేశ్వర్‌రావు, ఈఈ కిష్టయ్య, డీఈ లచ్చిరెడ్డి, ఓంప్రకాశ్, ప్రజారోగ్యశాఖ ఈఈ సంపత్‌రావు, ఏఈ దేవేందర్ పాల్గొన్నారు.

# బాపూజీ స్ఫూర్తితో బడుగు వర్గాలు ఏకం కావాలి




రాజాపేట, సెప్టెంబర్ 27(తీన్మార్ న్యూస్): ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి కార్యక్రమాన్ని రాజాపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు, బీసీ సంఘం నాయకు లు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో ఆయన చూపించిన తెగువ అజరామమైందన్నారు. బడుగు వర్గాలకు రాజ్యాధి కారం కోసం బాపూజీ చేసిన కృషి అమోఘమైందన్నారు. ఆ మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బడుగు వర్గాలంతా ఏకమై రాజ్యాధికార సాధనకు అడుగులు వేయాలని బహుజన సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ సభ్యుడు దాచేపల్లి రాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, ఉ పాధ్యాయులు బిర్రు సుదర్శన్, ఆయా పార్టీల నాయకులు ఊట్కూరు అశోక్ గౌడ్, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జశ్వంత్, దాచేపల్లి శ్రీనివాస్ రేగు సిద్ధులు, పద్మశాలి సంఘం నాయకులు బిర్రు బాల కిషన్, వెంకటేశం, నారాయణ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో కనీస వసతులు కరవు : ఏబీవీపీ



సంగారెడ్డి :విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరు చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా సమ్మేళనం సందర్భంగా ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనకు అలుపెరగని ఉద్యమం చేసిన చరిత్ర ఏబీవీపీకి ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు చదువు హామీ నీటి మూటగానే మిగిలిందని ఆరోపిం చారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడు లేరన్నారు. దళితులకు, మహిళలకు, యువతులకు రక్షణ లేదని విమర్శించారు. అంతకుముందు ఓ ఫంక్షన్ హాల్‌లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్వాగత సమితి అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది హరీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, కళింగ కృష్ణకుమార్, జిల్లా వ్యవస్థ ప్రముఖ్ అనిల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజ, ప్రాంత సహ సంఘటన కార్యదర్శి లవన్, ఎస్ఎఫ్‌డీ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆకాశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ గురుకులాల సాధనకు గజ్వేల్ నుంచే ఉద్యమం: మంద కృష్ణ



గజ్వేల్ అనాథ పిల్లల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక గురుకులా లు ఏర్పాటు చేసి ఆదుకుం టామని హామీనిచ్చి మాట తప్పిన తెలంగాణ ప్రభుత్వంపై సీఎం నియోజకవర్గ గజ్వేల్ నుంచే ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్పష్టం చేశారు. ఆయన కార్యకర్తలతో కలిసి గజ్వేల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మొదటి గురుకులాన్ని యాదగిరిగుట్టలో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనాథ పిల్లలకు అన్నితానై ఆదుకుంటామని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రివర్గ ఉప సంఘం తరపున మాట ఇచ్చిన మంత్రి కేటీఆర్ ఇద్దరూ ఏడు సంవత్సరాలు దాటిపోతున్నా హామీలు నిలుపుకోలేదన్నారు. అనాథ చిన్నారులు రాష్ట్రం లో సమారు 10 లక్షల మంది ఉన్నారన్నారు. ఈనెల 15న అనాథలతో కలసి గజ్వేల్‌లో దీక్ష చేపడుతామన్నారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి యాదగిరి, జిల్లా ఇన్‌ఛార్జి శ్రీనివాస్, కో–కన్వీనర్ ముంద్రాతి కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల తాకిడికి కూలిన వంతెన

మిరుదొడ్డి, దుబ్బాక: కూడవెల్లి వాగులోని గోదావరి నీటి ఉద్ధృతికి అక్బర్‌పేట– భూంపల్లి మండల కేంద్రం శివారులో దశాబ్దాల క్రితం నిర్మించిన లోతట్టు వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. వంతెన కూలిపో యిన సమయంలో వాహనదారుల రాకపోకలు లేకపోవడంతో పెనుప్ర మాదం తప్పింది. కొండపోచమ్మ సాగర్ కాలువ ద్వారా గోదావరి జలాలను కొడకండ్ల వద్ద ఇటీవల ఎంపీ విడుదల చేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా వంతెనపై నుంచి అక్బర్‌పేట, భూంపల్లి, బేగంపేట, ఖాజీపూర్, కూడవెల్లి, పోతారెడ్డిపేట, సరఫరా చేసేందుకు పైపులైను నిర్మాణం ధ్వంసమైంది. శుద్ధమైన తాగునీరు గంటల పాటు వృథా అయ్యాయి. సంబంధిత అధికారులను వివరణ కోరగా ఆయా గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు.

# జీఎస్టీ రేట్ల సవరణ ఇప్పట్లో లేనట్లే..!




వస్తు, సేవల పన్ను విధానంలో ఇప్పట్లో మార్పులు లేనట్లే! కొన్ని పన్ను రేట్లను విలీనం చేసి ఆ మేర వినియోగదారులపై భారం తగ్గిస్తారంటూ ఏడాదికి పైగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయంలో ఇప్పట్లో ఎలాంటి మార్పులూ ఉండబోవని తెలిసింది. ప్రస్తుత జీఎస్టీ పన్ను విధానంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి మార్పులూ చేసే అవకాశం లేదని రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. జీఎస్టీలో ప్రస్తుతం ఐదు రకాల పన్ను శ్లాబులు ఉన్నాయి. వివిధ రకాల వస్తువులు, సేవలపై 0-28 శాతం మధ్య పన్ను విధిస్తున్నారు. అయితే, ఇందులో కొన్ని శ్లాబులను విలీనం చేయాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ 2021 నుంచీ వార్తలు వస్తున్నాయి. అధిక సంఖ్యలో శ్లాబులు ఉండడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. అయితే, ఇప్పటికిప్పుడు జీఎస్టీ పన్ను విధానంలో చిన్న చిన్న మార్పులు మినహాయిస్తే.. భారీ స్థాయిలో మార్పులకు అవకాశం లేదని మల్హోత్రా పేర్కొన్నారు. ప్రస్తుతం జీఎస్టీ విధానాన్ని స్థిరంగా ఉంచడంపై దృష్టి సారించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2023-24) ఎలాంటి మార్పులూ ఉండబోవని చెప్పారు. తక్కువ సంఖ్యలో పన్ను శ్లాబులు ఉండాలని ప్రభుత్వం సైతం కోరుకుంటోందని, అది ఎప్పుడనేది మాత్రం చెప్పలేనన్నారు. జీఎస్టీతో పాటు కస్టమ్ డ్యూటీ పన్ను విధానాన్ని సులభతరం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లలో 12 శాతం వృద్ధి నమోదు అయ్యే అవకాశం ఉందని నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్‌పై విధిస్తున్న విండ్‌ఫాల్ ట్యాక్స్ ద్వారా రూ.25వేల కోట్లు ఆర్జించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జీఎస్టీ కౌన్సిల్ ఈ నెల 18న ఢిల్లీలో భేటీ కానుంది.

## భూకంపం ధాటికి..


# రెండు ముక్కలైన ఎయిర్‌పోర్టు రన్‌వే



అంకారా: తుర్కియే సిరియా ల్లో ఘోర ప్రకృతి విపత్తు పెను నష్టాన్ని మిగిల్చింది. ఆగ్నేయ తుర్కియే, ఉత్తర సిరియాల్లో వరుసగా సంభవించిన శక్తిమంతమైన భూకంపాలు వేల మందిని పొట్టనబెట్టుకున్నాయి. భూకంప తీవ్రతకు అనేక భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. తుర్కియేలోని హతయ్ ప్రావిన్స్‌లో గల ఎయిర్‌పోర్టులో ఉన్న ఒకే ఒక్క రన్‌వే ప్రకంపనల ధాటికి రెండు ముక్కలై పూర్తిగా పని కిరాకుండా పోయింది. హతయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులోని రన్‌వే తీవ్రంగా ధ్వంసమైంది. భారీగా పగుళ్లు ఏర్పడి రన్‌వే రెండుగా చీలిపోయిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఈ ఎయిర్‌పోర్టులో విమాన రాకపోకలను నిలిపివేశారు. భూకంప తీవ్రతకు ఒక్క తుర్కియేలోనే 5600లకు పైగా భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ఘోర విపత్తు కారణంగా రెండు దేశాల్లో ఇప్పటివరకు 4500 మందికిపై మృత్యువాత పడగా.. దాదాపు 20వేల మంది గాయపడ్డారు. అయితే శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని తెలుస్తోంది. రెండు దేశాల్లోనూ భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.
శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం అన్వేషణ సాగిస్తున్నారు. కొన్నిచోట్ల శిథిలాల అడుగు నుంచి ప్రజలు ఆర్తనాదాలు చేయడం వినిపిం చింది. ఈ విపత్తు నుంచి బయటపడిన వారు బండరాళ్ల కింద చిక్కుకున్న తమ వారి కోసం రోదించడం యావత్ ప్రపంచాన్ని కలచివేస్తుంది. భూప్రళయంతో అతాలకుతలమైన తుర్కియే, సిరియాలకు ఆపన్నహస్తం అందించేందుకు భారత్ సహా పలు దేశాలు ముందుకొచ్చాయి. భారత్ నుంచి సహాయక సామగ్రితో కూడిన ఓ విమానం తుర్కియేకు బ యల్దేరింది. ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, సహాయక బృందాలు, ఔషధాలు, డ్రిల్లింగ్ యంత్రాలు, ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌ను పంపించినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది.

## అదానీకి యూపీ డిస్కమ్ షాక్..

# రూ.5,400 కోట్ల స్మార్ట్‌మీటర్ల బిడ్ రద్దు



లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థ మధ్యాంచల్ విద్యుత్ విత్రన్ నిగమ్ అదానీ గ్రూప్‌నకు షాకిచ్చింది. 75 లక్షల స్మార్ట్ మీటర్ల అందించేందుకు ఉద్దేశించిన రూ.5,400 కోట్ల టెండర్ ప్రక్రియను రద్దు చేసింది. స్మార్ట్‌మీటర్ల కోసం అదానీ గ్రూప్ కనిష్ఠ మొత్తానికి బిడ్ దాఖలు చేసినప్పటికీ.. అనివార్య కారణాల వల్ల టెండర్‌ను రద్దు చేసినట్లు డిస్కమ్ పేర్కొంది. తాజాగా మరోసారి బిడ్లను ఆహ్వానించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వేర్వేరు ప్రాంతాలకు విద్యుత్ పంపిణీ చేస్తున్న డిస్కమ్‌లు మొత్తం 2.5 కోట్ల స్మార్ట్‌మీటర్ల కోసం టెండర్లు ఆహ్వానించాయి. ఇందుకోసం అదానీ గ్రూప్ సహా జీఎంఆర్, ఎల్అండ్‌టీ, ఇంటెల్లి స్మార్ట్ ఇన్‌ఫ్రా కంపెనీలు బిడ్లు దాఖలు చేశాయి. అయితే, అన్ని కంపెనీల కంటే అదానీ గ్రూప్ తక్కువ మొత్తానికి బిడ్ దాఖలు చేసింది. ఒక్కో స్మార్ట్ మీటర్‌ను రూ.10 వేలు చొప్పున అందించేందుకు సిద్ధమైంది. అయితే, ఒక్కో స్మార్ట్‌మీటర్‌ను రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రూ.6వేలుగా పేర్కొంది. దీంతో పోలిస్తే అదానీ గ్రూప్ దాఖలు చేసిన మొత్తం చాలా అధికమని పవర్ ఇంజినీర్స్ ఫెడరేషన్ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎంవీవీఎన్ఎల్ స్మార్ట్‌మీటర్ల టెండర్‌ను రద్దు చేసింది. అయితే, బిడ్లు దాఖలు చేసిన నాలుగు కంపెనీలకూ ఇప్పటివరకు స్మార్ట్‌మీటర్లు తయారు చేసిన అనుభవం లేకపోవడం గమనార్హం. మిగిలిన డిస్కమ్‌లు సైతం ఇదే బాటను అనుసరించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్మార్ట్‌మీటర్ల టెండర్‌పై యూపీ విద్యుత్ వినియోగదారుల ఫోరం మండిపడుతోంది. దొడ్డిదారిన విద్యుత్ సంస్థలను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అని ఆరోపించింది.

# జమ్ములో అక్రమ నిర్మాణాల కూల్చివేత..


## రాళ్లు రువ్వి స్థానికుల నిరసన, బెదిరింపులు




జమ్ము కశ్మీర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత పర్వం కొనసాగుతున్నది. అధికారుల తీరును నిరసిస్తూ పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. కూల్చివేతలు జరుపుతున్న రెవెన్యూ సిబ్బందిపై రాళ్లతో దాడి చేశారు. స్థానికుల రాళ్ల దాడిలో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. ఓ షోరూం యజమానితో పాటు ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కూల్చివేత పనులు నిలపాలంటూ ఉగ్రవాద సంస్థ నుంచి అధికారులకు బెదిరింపులు కూడా వస్తున్నాయి. ఆప్, కాంగ్రెస్, ఇతర స్థానిక పార్టీలు స్థానికులకు మద్దతుగా నిలిచాయి. జమ్ములోని మాలిక్ బజార్‌లో ఓ షోరూమ్‌ను జేసీబీతో కూల్చివేసేందుకు ప్రయత్నించగా రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులకు గాయాలయ్యాయి. షోరూమ్ యజమాని సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. జమ్ములోని మైసమ్మ, సుంజ్వాన్, బతిండి, నర్వాల్ బైపాస్ ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. కూల్చివేత పనులు ఆపకపోతే తీవ్ర చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులను తీవ్రవాద సంస్థ టీఆర్ఎఫ్ బెదిరించింది. జమ్ముకశ్మీర్‌ను బీజేపీ ఆఫ్ఘనిస్తాన్‌గా మార్చిందని పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. ఆప్, కాంగ్రెస్‌తోపాటు ఇతర స్థానిక పార్టీలు ప్రజల ఆందోళనలో పాలుపంచుకున్నాయి. పేదలను ఇబ్బంది పెట్టే చర్యలను ఎంతమాత్రమూ ఉపేక్షించేది లేదని అన్ని పార్టీలు ముక్తకంఠంతో నినదించాయి. దక్షిణ కశ్మీర్‌లో కిసాన్ తెహ్రీక్ అసోసియేషన్ బ్యానర్ కింద పెద్ద సంఖ్యలో ప్రజలు నిరసన ర్యాలీ చేపట్టారు. 'ఇది మా భూమి.. మీ ఆదేశాలను పాటించం' అంటూ నినాదాలు చేశారు. లాల్‌చౌక్‌లో దుకాణాలను మూసివేసి నిరసన తెలిపారు. మరోవైపు జమ్ము కశ్మీర్‌లో వేర్పాటువాద నేతలపై చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అనంత్‌నాగ్ జిల్లాలో హురియత్ కాన్ఫరెన్స్ నాయకుడు కాజీ యాసిర్ షాపింగ్ కాంప్లెక్స్‌ను బుల్‌డోజర్‌తో ధ్వంసం చేశారు. కేంద్ర మాజీ మంత్రి దివంగత మహ్మద్ మక్బూల్ దార్ భార్య నుంచి ఆక్రమణకు గురైందని ఆరోపిస్తున్న దాదాపు 11 వేల చదరపు అడుగుల భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఇక్కడ ఆక్రమణలకు గురైన భూములను కొందరు బడా స్వార్థపరులు తీసుకుంటున్నారని, వాటిని ప్రజలకు తిరిగి అందజేయనున్నట్లు కేంద్ర పాలిత ప్రాంతం ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్‌కుమార్ మెహతా తెలిపారు.

## భారతీయులకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై

# ఎందుకింత మక్కువ?




దిల్లీ: భారత్‌లో అనేక మదుపు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్లు, స్టాక్ మార్కెట్లు, బీమా పథకాలు, బాండ్లు, పోస్టాఫీస్ పొదుపు పథకాలు ఇలా చాలా మార్గాల్లో డబ్బును మదుపు చేయొచ్చు. కానీ, ఫిక్స్‌డ్ డిపాజిట్ కు ఉన్న ఆదరణ మాత్రం అంతాఇంతా కాదు. ఇప్పటికీ అత్యధిక మంది భారతీయులు దీన్నే తమ మదుపు మార్గంగా ఎంచుకుంటున్నారు. దీని వెనుక ఉన్న కారణాలను తాజాగా ఓ సర్వే బయటపెట్టింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ ఆదరణపై కువేరా అనే 'ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్షియల్ ప్లానింగ్' సంస్థ సర్వే నిర్వహించింది. దాదాపు 16 లక్షల మంది మదుపర్ల నుంచి ఇది అభిప్రాయాలను సేకరించింది. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకులు సహా ఇతర ఆర్థిక అనిశ్చితుల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ల కు ఎలాంటి ముప్పు ఉండదని చాలా మంది తెలిపారు. దాదాపు 44 శాతం మంది ఈ కారణంగానే ఎఫ్‌డీ ని ఎంచుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు కావాల్సినప్పుడు సురక్షితంగా డబ్బును వాపస్ తీసుకోవడానికి ఎఫ్‌డీ కంటే మేలైన మార్గం లేదని మరికొంత మంది తెలిపారు. మరో 23 శాతం మంది ద్రవ్యోల్బణాన్ని అధిగమించడం కోసం తమ అత్యవసర నిధిని ఎఫ్‌డీల్లో పెడుతున్నట్లు వెల్లడించారు. 2017లో సెబీ నిర్వహించిన సర్వేలోనూ ఇదే తరహా ఫలితాలు వచ్చాయి. అప్పటికీ.. ఇప్పటికీ భారతీయ మదుపర్ల ఆలోచనల్లో పెద్దగా తేడా లేకపోవడం గమనించాల్సిన విషయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అప్పట్లో సెబీ నిర్వహించిన సర్వేలో దాదాపు 95 శాతం మంది తమ డబ్బును ఫిక్స్‌డ్ డిపాజిట్ల లో ఉంచడానికే మొగ్గు చూపారు. కేవలం 10 శాతం మంది మాత్రమే మ్యూచువల్ ఫండ్లు, స్టాక్‌లను ఎంచుకున్నారు. "ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ రెపోరేటును పెంచుతోంది. ఎఫ్‌డీ ల్లో మదుపు చేయడానికి ఇది సరైన సమయం. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో పెట్టుబడులు భారీగా పెరుగుతాయని ఆశిస్తున్నాం. ఎఫ్‌డీ లు సురక్షితమైనవే కాకుండా స్థిరమైన రాబడినిస్తాయి. చాలా మంది భారతీయులు ఎఫ్‌డీలవైపు ఆకర్షితులవుతున్నారు. ముఖ్యంగా పెద్దగా నష్టభయాన్ని భరించలేని వారికి ఇది మంచి మార్గం" అని కువేరా సహ వ్యవస్థాపకుడు గౌరవ్ రస్తోగీ అన్నారు.

# ఆ రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపాం: తుర్కియేలోని సిక్కోలు వాసులు

గాఢ నిద్రలో ఊహించని విపత్తు.. కళ్లు తెరిచేలోగా అల్లకల్లోలం.. కళ్లముందే పేకమేడలా కూలిన భవనాలు.. శిథిలాల కింద ఛిద్రమైన వేల జీవితాలు.. ప్రకృతి ప్రకోపానికి అతలాకుతలమైన తుర్కియే (%ుబతీనెవఎ%)లో ఇప్పుడు ఎటు చూసినా కన్పిస్తున్న హృదయ విదారక దృశ్యాలివి..! భూకంపం సృష్టించిన విలయానికి ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. సర్వం కోల్పోయి వారంతా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మరోవైపు ఉపాధి నిమిత్తం భారత్ నుంచి ఎంతోమంది తుర్కియేకు వెళ్లగా.. ఇప్పుడు వారి పరిస్థితి ఎలా ఉందోనని స్వదేశంలో ఉన్న కుటుంబీకులు భయపడుతున్నారు. వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే ఈ విపత్తు నుంచి వారు సురక్షితంగా బయటపడ్డారని తెలుసుకుని వారంతా ఊపిరి పీల్చుకున్నారు. తుర్కియేలోని అదానా నగరానికి సమీపంలో ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువకులు వివిధ నిర్మాణ, ఇతర రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. భారీ భూకంపం సంభవించడంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తుర్కియేలో ఉన్న కవిటి, సోంపేట, కంచిలి ప్రాంత యువకులతో 'ఈనాడు.నెట్' మాట్లాడింది. ప్రకంపనలు వచ్చిన సమయంలో వారి పరిస్థితేంటి?అనేది తెలుసుకునే ప్రయత్నం చేసింది. కంటైనర్లలో ఏర్పాటు చేసిన బసలో తామంతా ఉండటంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని వారు తెలిపారు. కానీ ఆ రాత్రంగా బిక్కుబిక్కుమంటూ గడిపామని తెలిపారు. "మేం తుర్కియేలోని అదానా నగరానికి సమీపంలో ఉన్నాం. మా ప్రాంతం సిరియా సరిహద్దుకు సుమారు 300 కి.మీ దూరంలో ఉంటుంది. ఓ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్నాం. సోమవారం వేకువజామున 4.15 గంటల సమయంలో భూ ప్రకంపనలు వచ్చాయి. మేం కంటైనర్లలో నిద్రపోతున్నాం. భూకంపం వచ్చిన సమయంలో మా బెడ్స్ అన్నీ కదిలాయి. దీంతో మేం నిద్ర లేచి గట్టిగా కేకలు పెట్టాం. వెంటనే మిగతా అందర్నీ నిద్రలేపి కంటైనర్ నుంచి బయటకు పరుగులు తీశాం. ఏం జరిగిందనేది తొలుత మాకూ అర్థం కాలేదు. ఆ తర్వాత అది భూకంపం అని తెలిసింది. ఆ తర్వాత పలుమార్లు మళ్లీ భూమి కంపించింది.

# ఉనికి కోసం ల్యాండ్‌ఫోన్ ఊగిసలాట

ట్రింగ్‌ట్రింగ్.. ట్రింగ్‌ట్రింగ్.. అంటూ మార్మోగిన ల్యాండ్‌లైన్ టెలిఫోన్ క్రమంగా కనబడకుండా పోతున్నది. రెండు దశాబ్దాల క్రితం స్టేటస్ సింబల్‌గా పిలుచుకునే టెలిఫోన్ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పూర్తిగా అదృశ్యమవుతున్నది. పట్టణ ప్రాంతాల్లో మాత్రం కాస్త తన ఉనికి కాపాడుకునేందుకు ఊగిసలాడుతున్నది. కాలగమనంలో అరచేతిలోకి సెల్‌ఫోన్ వచ్చి చేరడంతో ల్యాండ్‌లైన్‌కు ఆదరణ కరువైంది. ఒకప్పుడు ఇండ్లల్లో రాజసానికి సింబాలిక్‌గా నిలిచిన ల్యాండ్‌ఫోన్.. సెల్‌ఫోన్ సునామీతో నేడు మ్యూజియం వస్తువుగా మారింది. శతాబ్దాలుగా పట్టణాలకే పరిమితమైన టెలిఫోన్ సౌకర్యం 1988లో మండలాలు, పెద్దపెద్ద గ్రామ పంచాయతీలకు వచ్చింది. ఎవరితోనైనా మాట్లాడాలి అనుకుంటే పోస్టాఫీసుకు వెళ్లి ట్రంక్ కాల్ బుక్ చేసుకొని గంటల తరబడి కూర్చొని మాట్లాడి వచ్చేవారు. 2000 సంవత్సరం వరకు ఓ వెలుగు వెలిగిన బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్ సేవలు రానురాను తగ్గుముఖం పడుతూ 2006 సంవత్సరం నుంచి తన ఉనికిని కోల్పోవడం మొదలైంది. 2009లో మొబైల్ ఫోన్‌కు 3జీ సెక్టార్ రావడంతో ఎక్కడి నుంచైనా మాట్లాడుకునే సౌకర్యం ఉండడం, మెస్సేజ్‌లు పంపుకొనే వీలు కలగడంతో దాదాపు అందరూ అటువైపు మొగ్గు చూపారు. గ్రామగ్రామాన సెల్‌ఫోన్ టవర్లు ఏర్పాటు చేయడంతోపాటు సుమారు రెండేండ్ల పాటు జియో 4జీ సేవలు పూర్తి ఉచితంగా అందించడంతో ఆ సునామీలో ల్యాండ్‌లైన్ నిలువలేకపోయింది. ఇరవై ఏండ్ల క్రితం చదువుకొని ఉద్యోగం రాని నిరుద్యోగ యువత పట్టణాల్లో ఎస్టీడీ బూత్‌లు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేవారు. వీటిలో షిఫ్టుల పద్ధతిలో వేలాది మంది పనిచేసేవారు. కాలక్రమేనా ల్యాండ్‌లైన్ స్థానంలో కాయిన్ బాక్సులు రావడంతో పట్టణం నుంచి పల్లెల్లో వీధివీధినా ముఖ్యంగా దుకాణాల దగ్గర ఎక్కడ చూసినా రూపాయి కాయిన్ బాక్స్‌లు ఉండేవి. అంతే స్పీడ్‌గా స్మార్ట్ ఫోన్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ సేవలన్నీ కనిపించకుండా పోయాయి. సుమారు మూడు దశాబ్దాల క్రితం ఏదైనా గ్రామంలో టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఉందంటే అది పెద్ద వ్యాపార లావాదేవీలు ఉన్న గ్రామంగా గుర్తించేవారు. క్కడి నుంచైనా మాట్లాడుకునే సౌకర్యం ఉండడం, మెస్సేజ్‌లు పంపుకొనే వీలు కలగడంతో దాదాపు అందరూ అటువైపు మొగ్గు చూపారు. గ్రామగ్రామాన సెల్‌ఫోన్ టవర్లు ఏర్పాటు చేయడంతోపాటు సుమారు రెండేండ్ల పాటు జియో 4జీ సేవలు పూర్తి ఉచితంగా అందించడంతో ఆ సునామీలో ల్యాండ్‌లైన్ నిలువలేకపోయింది. ఇరవై ఏండ్ల క్రితం చదువుకొని ఉద్యోగం రాని నిరుద్యోగ యువత ఎవరింట్లోనైనా టెలిఫోన్ ఉందంటే వారిని ధనవంతులుగా, రాజకీయ నాయకులు, పెద్ద వ్యాపారవేత్తలుగానో చెప్పుకుంటూ వారిని సంపన్నులుగా భావించేవారు. కొంతకాలానికి ల్యాండ్‌లైన్ ఫోన్ మధ్యతరగతి వారి ఇండ్లకూ చేరింది. కాలగమనంలో అతి తక్కువ ధరకు సెల్‌ఫోన్లు రావడంతోపాటు ఇంట్లో వారు ఫోన్ మాట్లాడేందుకు ఎవరికి వారు ప్రైవసీకి అలవాటు పడడంతో ల్యాండ్‌లైన్ ఫోన్లు ఆదరణ కోల్పోయాయి. 2000 సంవత్సరం వరకు నిజామాబాద్ జిల్లాలో సుమారు 80-90వేల బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్ కనెక్షన్లు ఉండగా ప్రస్తుతం వీటి సంఖ్య ఆరు వేలకు పడిపోయింది. గ్రామాల్లో పూర్తిస్థాయిలో ల్యాండ్‌లైన్లు కనుమరుగవ్వగా పట్టణాల్లోని ప్రభుత్వ కార్యాలయాలైన విద్యుత్, పోలీస్‌స్టేషన్, రెవెన్యూ, హాస్పిటల్, బ్యాంకులు, పెద్దపెద్ద వ్యాపార సంస్థల్లో మాత్రమే ల్యాండ్‌ఫోన్లు కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా కనుమరుగై పోవడంతో ఉద్యోగుల సంఖ్య కూడా భారీగా తగ్గింది. టెక్నాలజీ పెరగడంతో ల్యాండ్‌లైన్ కనెక్షన్లు తగ్గాయి. ల్యాండ్‌లైన్ ఫోన్ వాడడంతో రేడియేషన్ సమస్య ఉండదు. కానీ చాలా మంది వినియోగదారులు వైర్‌లెస్ ఫోన్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. బీఎస్ఎన్ఎల్ ద్వారా గతంలో 80-90 వేల కనెక్షన్లు ఉండేవి. ప్రస్తుతం 6వేల కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ల్యాండ్‌లైన్ ఫోన్‌కు అయ్యే ఖర్చుతో సెల్‌ఫోన్ వస్తుండడంతో అందరూ అటు వైపే మొగ్గుచూపారు. దీనికి తోడు 2015లో వచ్చిన ఓ ప్రైవేట్ నెట్‌వర్క్ రెండేండ్ల వరకూ ఉచిత సేవలు అందించడంతో బీఎస్ఎన్ఎల్‌కు కనెక్షన్లు తగ్గాయి. అయినప్పటికీ ల్యాండ్‌లైన్ ఫోన్ స్థానంలో కొత్తగా ఫైబర్ టూ హోం (బ్రాడ్‌బ్యాండ్)కనెక్షన్ ఇస్తున్నాం. మొబైల్‌తో పోలిస్తే ల్యాండ్‌లైన్ ఫోన్‌కు అయ్యే ఖర్చు ఎక్కువ. ఎప్పుడైతే అందరూ ప్రైవసీకి అలవాటు పడ్డారో అప్పటి నుంచి ల్యాండ్‌లైన్ ఫోన్‌కు ఆదరణ తగ్గిపోవడమేకాక అంతగా ఎవరూ ఇష్టపడడం లేదు. 2005లో బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్ కనెక్షన్ ఉండేది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక 2018లో ల్యాండ్‌లైన్ కనెక్షన్‌ను తొలగించాం. స్మార్ట్‌ఫోన్ ద్వారా అందే సమాచారం, వినోదం ల్యాండ్‌ఫోన్‌లకు ఉండకపోవడంతో కాలక్రమేనా వాటికి ఆదరణ తగ్గుతూ వచ్చింది.



# పీఎం-కిసాన్ మొత్తం పెంపుపై కేంద్రం క్లారిటీ

దిల్లీ: రైతుల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన పీఎం- కిసాన్ సమ్మాన్ నిధి మొత్తాన్ని పెంచుతారంటూ కొన్నాళ్లుగా వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ పథకం కింద ఏడాదికి రూ.6వేలు చొప్పున కేంద్రం అందిస్తోంది. రూ.2 వేలు చొప్పున మూడు విడతల్లో ఈ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇప్పుడున్న మొత్తానికి మరో రూ.2వేలు జత చేస్తారని, బడ్జెట్‌లో ఆ మేర బడ్జెట్‌లో ప్రకటన ఉంటుందని అంతా ఆశించారు. అయితే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎలాంటి ప్రకటనా చేయలేదు. తాజాగా కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై తాజాగా కేంద్రం స్పష్టతనిచ్చింది. ప్రస్తుతానికి పీఎం-కిసాన్ మొత్తాన్ని పెంచే ఉద్దేశమేదీ లేదని కేంద్రవ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ చెప్పారు. ఈ మేరకు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. జనవరి 30 వరకు అర్హులైన రైతులకు మొత్తం రూ.2.24 లక్షల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నూరు శాతం నిధులు సమకూరుస్తోంది.



# అంతటా మత్తు.. నిబంధనలు చిత్తు



ఆసిఫాబాద్: ఏజెన్సీ జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. జిల్లావ్యాప్తంగా ఇది దొరకని గ్రామం అంటూ లేదంటే అతిశయోక్తి కాదు. నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారులను ఆనుకుని, ప్రభుత్వ పాఠశాలలు, ముఖ్య కూడళ్లు, అనేక హొటళ్లలో ఎక్కడబడితే అక్కడ మద్యం లభిస్తోంది. లక్ష్యం(టార్గెట్) చేరుకోవడానికి వైన్స్‌ల యజమానులే గొలుసు(బెల్ట్ షాప్స్) దందాను ప్రోత్సహిస్తున్నారు. కావాల్సిన ముడుపులు ముట్టడంతో సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాల్లో మందుబాబులు కావాల్సినంత సరకు లభిస్తోంది. తనిఖీలు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లాలో 32 మద్యం దుకాణాలు 3 బార్లు ఉన్నాయి. ఏటా రూ.230 కోట్ల నుంచి రూ.250 కోట్ల సరకు అమ్ముడవుతోంది. మండల కేంద్రాల్లో పదుల సంఖ్యలో గొలుసు దుకాణాలు ఉండగా, జిల్లా వ్యాప్తంగా వాటి సంఖ్య 700 నుంచి 800 పైగానే ఉంటుంది. సమీప వైన్స్‌లలో కొనుగోలు చేసిన మద్యం సీసాలను అధిక ధరలకు ఇక్కడ విక్రయిస్తున్నారు. రహదారుల పక్కనే ఉన్న వాటిలో మందు నిరంతరం లభించడంతో చోదకులు తాగడంతో రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన వాంకిడి, బెజ్జూరు, చింతలమానేపల్లి, సిర్పూర్(టి) కౌటాలలో ఇబ్బడి ముబ్బడిగా వెలిసిన గొలుసు దుకాణాల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని బాలుర, బాలికల జడ్పీ పాఠశాల ప్రహరీని ఆనుకుని అయిదు బెల్టు దుకాణాలున్నాయి. ఇక్కడే మందుబాబులు కూర్చొని మద్యం తాగుతుండటంతో అటుగా వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల మార్కెట్లో రెండు, జైలు పరిసరాల్లో మూడు, గుండి వెళ్లే మార్గంలో ఇవి ఉన్నాయి. కాగజ్‌నగర్ పట్టణంలో 25 పైగా గొలుసు దుకాణాలు ఉండగా, తిర్యాణి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), మారుమూల గ్రామాల్లో సైతం మందు విస్తృతంగా లభిస్తోంది. చింతలమానేపల్లి మండలం గూడెం వద్ద వెలిసిన గొలుసు దుకాణం ఇది. ప్రాణహిత అవతల వైపు మహారాష్ట్ర గ్రామాలకు చెందిన వ్యక్తులు ఇక్కడికి వచ్చి బెల్టు దుకాణాల్లో మందు తీసుకుంటున్నారు. ఇటువంటివి ఇక్కడ పది వరకు ఉండగా, కూర్చొని తాగడానికి కావాల్సిన ఏర్పాట్లు సైతం చేశారు.

# ధూప దీపం.. నిధులకు గ్రహణం

కరీంనగర్ :ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆలయాలకు దూప దీప నైవేద్యం (డీడీఎన్) నిర్వహణకు కష్టమొచ్చింది. దాదాపు ఐదు నెలలుగా నిధులు విడుదల కాకపోవడంతో అర్చకులు అప్పులు చేసి నిర్వహణ బాధ్యతలు చేపడుతున్నారు. నమ్ముకున్న దేవుడికి ఈ కార్యక్రమం నిర్వహించకపోతే భక్తుల ముందు చులకన అవుతామనే వారిని వెంటాడుతోంది. ఆలయాల్లో నిత్య పూజా కార్యక్రమాలు చేయడం తమ ఆచార ధర్మంగా భావించి అప్పులు చేస్తున్నారు. అరకొర వేతనం అందుకుంటున్న అర్చకులు దేవుడి సేవలో తరిస్తూ నాలుగు కార్యక్రమాలు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 'ధూప దీప నైవేద్యం' పథకం చేపట్టారు. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 1809 ఆలయాల్లో అమలు చేశారు. అర్చకుడికి రూ.1500, ధూప దీప నైవేద్యం కింద రూ.వెయ్యి చెల్లించేవారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014 ఎన్నికల్లో తెరాస అధికారంలోకి వస్తే రూ.6 వేలు చెల్లిస్తామని ప్రకటించి, అమలు చేశారు. పూజా కార్యక్రమానికి రూ.2 వేలు, అర్చకుడికి రూ.4 వేలు చెల్లిస్తున్నారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా రూ.10 వేలకు పెంచాలని అర్చక ఉద్యోగుల డిమాండ్ వస్తోంది. పథకాన్ని మరిన్ని ఆలయాలకు విస్తరించాలని నాలుగు నెలలలో రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు అయిదు మంది దరఖాస్తు చేసుకున్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనతో అర్చకులకు మౌఖికంగా పరీక్షించారు. మళ్లీ రెండో విడత దాదాపు 70 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎప్పుడు, ఎన్ని భర్తీ చేస్తారోనని అర్చకులు, ఆలయ కమిటీ ఎదురుచూస్తున్నాయి. జిల్లా దేవాదాయ శాఖ అధికారులు మాత్రం



వచ్చిన దరఖాస్తులను రాష్ట్ర అధికారులకు పంపించామని చెబుతున్నారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అంటున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 632 మంది పథకం కింద పని చేస్తున్నారు. వీరందరికీ ఐదు నెలలుగా నిధులు రావడంలేదు. చాలిచాలనీ వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆలయానికి కావాల్సిన నూనె, వత్తులు, అగర్ వత్తులు, కర్పూరం, తదితర సామగ్రి కొనుగోలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దేవాదాయ శాఖకు వేల కోట్ల రూపాయాలు రాష్ట్రంలోని ప్రధాన దేవాలయల నుంచి వస్తోంది. కామన్ గుడ్ ఫండ్ కింద దేవాదాయ శాఖ ఉన్నత శ్రేణి ఆలయాలతోపాటు 6ఏ, 6బీ ఆలయాలు నిధులు జమ చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

# కాలగర్భంలోకి కాగజ్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి

కాగజ్‌నగర్ :కాగజ్‌నగర్ కార్మిక రాజ్య బీమా ఆసుపత్రి(ఈఎస్ఐ) ఇక కాలగర్భంలో కలిసిపోనుంది. ఆసుపత్రి భవనం, రెండు డిస్పెన్సరీలు, సిబ్బంది క్వార్టర్ల భవన నిర్మాణాలు కాలపరిమితి ముగిసి ప్రమాదకరంగా మారడంతో వాటిని సత్వరమే కూల్చివేయాలని ఆదేశాలు వచ్చాయి. ఆసుపత్రి, సిబ్బంది క్వార్టర్లను రెండు వారాల్లోపు ఖాళీ చేయాల్సిందిగా ఈఎస్ఐ సూపరింటెండెంట్‌కు కార్పొరేషన్ నుంచి నోటీసులు జారీ చేశారు. ఈఎస్ఐ కార్డుదారులకు వైద్యసేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, స్థానికంగా ఏదైనా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రితో ఒప్పందం చేసుకోనున్నారు. 1970 జులై 4న అప్పటి కార్మికశాఖ మంత్రి జి.సంజీవరెడ్డి 62 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి భవనం, రెండు డిస్పెన్సరీ, 130 వైద్యులు, సిబ్బంది క్వార్టర్లను ప్రారంభించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 12 మంది వైద్య నిపుణులు, 90 మంది స్టాఫ్ నర్సులు, వివిధ విభాగాలు, కార్యాలయం సిబ్బంది ఉన్నారు. కొన్నేళ్లపాటు సజావుగా సాగిన ఆసుపత్రి, క్వార్టర్ల నిర్వహణను తర్వాత పట్టించుకోకపోవడంతో అస్తవ్యస్తంగా మారింది. క్రమంగా ఆసుపత్రి, క్వార్టర్లు శిథిలావస్థకు చేరాయి. ఏళ్లుగా ఈఎస్ఐ సూపరింటెండెంట్, రెండు డిస్పెన్సరీల భవనాలు, వైద్యుల క్వార్టర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. కేవలం 30మంది సిబ్బంది మాత్రమే పలు క్వార్టర్లలో నివాసముంటున్నారు. భవనాల నిర్వహణ లేకపోవడంతోపాటు 53 ఏళ్ల నాటి భవనాలు కావడంతో శిథిలావస్థకు చేరాయి. ప్రమాదకరంగా మారిన వాటిని పూర్తిగా కూల్చివేసి, వాటి



స్థానంలో నూతనంగా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలున్నాయి. కూల్చివేసేందుకు మహారాష్ట్రకు చెందిన ఓ గుత్తేదారు ముందుకు వచ్చినట్లు తెలిసింది. ఈ నెల చివరి వారంలో పనులు మొదలు కానున్నాయి. ఈఎస్ఐ ఆసుపత్రి పరిధిలో సిర్పూర్ కాగితం మిల్లు(ఎస్పీఎం) కార్మికులతో పాటు జిల్లాలోని వివిధ చిన్నతరహా పరిశ్రమలు, బల్దియా, పంచాయతీ కార్మికులు దాదాపు 7200 మంది వరకు కార్డుదారులు ఉన్నారు. వారందరికీ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులను సరఫరా చేస్తున్నారు. ఇక నుంచి వారికి పట్టణంలోని ఏదైనా ప్రైవేటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రితో సేవలందేలా ఒప్పందానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈఎస్ఐ కార్యాలయాన్ని ఆసుపత్రిలోని లోకల్ ఆఫీసులో నిర్వహించనున్నారు.

# రాత్రిళ్లు నిల్వ.. పగలు తరలింపు

## ఎన్‌జీటీ నిషేధం ఉత్తర్వులు బేఖాతరు

పెద్దపల్లి:కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా మానేరులో జరుగుతున్న ఇసుక తవ్వకాలను నిలిపివేయాలంటూ చెన్నైలోని ఎన్జీటీ(జాతీయ హరిత ట్రైబ్యునల్) జనవరి 23న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 23లోగా అనుమతి పత్రాలను సమర్పించిన తర్వాతే మైనింగ్ జరపాలని ఆదేశించింది. ఓదెల మండలం గుండ్లపల్లి క్వారీ నుంచి ఇసుక తరలింపునకు రెండు రోజుల కిందట ఆన్‌లైన్‌లో 45 ట్రిప్పులకు డబ్బులు చెల్లించి అనుమతి తీసుకున్నారు. కానీ పంచాయతీ ఆధ్వర్యంలోని వసూలు కేంద్రంలో 65 ట్రిప్పులకు రశీదులు ఇచ్చారు. అంటే 20 లారీల ఇసుకను క్వారీ నుంచి అక్రమంగా తరలించినట్లు తేలింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బోర్నపల్లి క్వారీ నుంచి ఇసుక రవాణాను అక్కడి గ్రామస్థులు అడ్డుకోవడంతో గుత్తేదారులు మానేరుకు ఇవతలి వైపు గ్రామమైన కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట క్వారీ నుంచి ఇసుక తరలించే యత్నం చేశారు. రెండు రోజుల కిందట కిష్టంపేట గ్రామస్థులు అడ్డుకున్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ) ఉత్తర్వుల మేరకు మానేరులో ఇసుక తవ్వకాలను నిలిపివేస్తున్నట్లు టీఎస్ఎండీసీ ప్రాజెక్టు అధికారి శ్రీకాంత్ గత నెల 25న అధికారిక ప్రకటన విడుదల చేశారు. నిల్వ చేసిన ఇసుకను ప్రభుత్వ అవసరాలకు మాత్రమే కేటాయించనున్నట్లు వెల్లడించారు. అయితే వాస్తవాలు మరో రకంగా ఉన్నాయి. టీఎస్ఎండీసీ సైట్‌లో మానేరు ఇసుక బుకింగ్ ప్రక్రియ నిరాటంకంగా జరుగుతోంది. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకొని పగలు నిల్వ కేంద్రాల నుంచి, రాత్రిళ్లు వాగులో నుంచి ఇసుకను తరలిస్తున్నారు. మానేరు ఎగువ ప్రాంతాల్లో ఇసుక లేకపోవడంతో దిగువ ప్రాంతాల నుంచి తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు. ఇక కోర్టు ఉత్తర్వులకు



గౌరవం ఇచ్చే సంస్కృతి కనిపించకుండా పోవడం, గ్రామాల్లో సైతం వసూళ్ల పర్వం కొనసాగుతుండటం, ఇసుక రవాణా ఎన్నాళ్లు జరుగుతుందో తెలియని అనిశ్చితి పరిస్థితులు నెలకొన్నాయి. ఆన్‌లైన్‌లో ప్రభుత్వానికి చెల్లించిన డబ్బుల నుంచి ఇసుక క్వారీ నిర్వాహకుల(గుత్తేదారుల)కు ఇవ్వాల్సిన సొమ్మును ప్రభుత్వం ఎప్పుడు చెల్లిస్తుందో తెలియడం లేదు. దీంతో నిర్వాహకులు అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నారు. లారీ లోడింగ్‌కు రూ.800, లారీలో అనుమతించిన పరిమాణం కంటే ఎక్కువ పోసేందుకు పొక్లైన్‌లోని ఒక బకెట్(సుమారు 1.5 క్యూబిక్ మీటర్లు) ఇసుకకు రూ.1800 చొప్పున వసూలు చేస్తున్నారు. దీనికితోడు రహదారులు దెబ్బతింటున్నాయంటూ పంచాయతీలు సైతం ఒక కౌంటర్ ఏర్పాటు చేసుకొని ట్రిప్పుకు ఇంత అని వసూలు చేస్తున్నాయి. లారీల్లో తరలించే ఇసుకను తూకం వేసే వే బ్రిడ్జిలు పని చేయడం లేదు. ఒక వేళ కాంటాలు పని చేసే చోట ఎలాంటి తూకాలు లేకుండానే లారీలను నడిపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో చెల్లించే రుసుం నుంచి గుత్తేదారు, పంచాయతీలకు నిధులు కేటాయిస్తారు.

# అపుడు శరవేగం.. ఇపుడు తాత్సారం

## - రాజీవ్ స్వగృహ లేఅవుట్ అభివృద్ధి పనుల్లో జాప్యం



ఆదిలాబాద్ :ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ స్వగృహ లేఅవుట్ అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్లాట్లను వేలం వేయడానికి ముందు హడావుడి చేసిన అధికారులు వేలం ముగిశాక అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతర్గత రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోగా విద్యుత్తు సదుపాయం, తాగునీరు, మురుగు కాలువల నిర్మాణాల ఊసే లేదు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇళ్లను నిర్మించుకునేందుకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గతేడాది నవంబరు 14 నుంచి 19 వరకు ప్లాట్ల బహిరంగ వేలం వేశారు. బిడ్డర్లు పోటీపడి రూ.97.14 కోట్లకు ప్లాట్లను దక్కించుకున్నారు. మూడు వాయిదాల్లో బిడ్డర్లు డబ్బులు చెల్లించాల్సి ఉండగా రెండు వాయిదాలు పూర్తయినా దాదాపు 60 మంది డబ్బులు చెల్లించలేదు. మొత్తం డబ్బులు ఒకేసారి చెల్లించిన వారిలో కొందరికి రిజిస్ట్రేషన్లు చేశారు. వాయిదాలు చెల్లించని వారు తమకు బ్యాంకులు రుణాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, కొంత గడువు కావాలని కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. లేఅవుట్ అభివృద్ధికి సంబంధించిన పనులను రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ(టీఎస్ఐఐసీ) ఆధ్వర్యంలో చేపట్టారు. వెంచర్‌లో 3.90 కిలోమీటర్ల మేర అంతర్గత రహదారుల అభివృద్ధికి రూ.4.50 కోట్లను వెచ్చించారు. టెండరు దక్కించుకున్న గుత్తేదారు ఆలస్యంగా రోడ్ల నిర్మాణం చేపట్టారు. వేలానికి ముందు అధికారులు హడావుడి చేయడంతో గుత్తేదారు ముమ్మరంగా పనులు చేశారు. వేలం ముగిసిన తర్వాత గుత్తేదారు వెంచర్‌పై కాకుండా తాను చేపడుతున్న ఇతర పనులపై దృష్టి సారించారు. అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో లేఅవుట్‌లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. తాగునీరు, విద్యుత్తు, మురుగు కాలువలు, పచ్చదనం తదితర పనులు ఎపుడు ప్రారంభిస్తారో తెలియక ప్లాట్ల యజమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. లేఅవుట్‌లో అభివృద్ధి పనులను టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. బీటీ రోడ్ల నిర్మాణ పనులు కొంత ఆలస్యమయ్యాయి. 25 శాతం బిల్లు విడుదలైంది. నెల రోజుల్లో పనులు పూర్తవుతాయి. ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.6.7కోట్ల నిధుల మంజూరుకు ప్రభుత్వానికి లేఖ రాశాం. వర్షపు నీరు రాకుండా ప్రహరీ నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే టెండరు పిలిచి పనులు చేపడతాం. రెండు వాయిదాల్లో ప్లాట్లకు సంబంధించిన డబ్బులు కట్టని వారు అపరాధరుసుం చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదన్న విషయం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి లేఖ రాశాం.

# ప్రభుత్వ భవనాలు.. మట్టి పాలేనా!



రామగుండం: రామగుండంలోని నాలుగు ప్రభుత్వ భవనాలు మట్టిపాలేనా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.50 లక్షలతో నిర్మించిన ఈ భవనాలు కొన్నేళ్లకే నిరుపయోగంగా మారాయి. అనువైన స్థలం ఉన్నా సరైన ప్రణాళిక లేకుండా రహదారికి దగ్గరగా వీటిని నిర్మించడంతో రోడ్డు విస్తరణలో 80 శాతం కట్టడాలను తొలగించనున్నారు. విస్తరణ జాప్యం కావడం, ఉమ్మడి రామగుండం మండలం నుంచి అంతర్గాం, పాలకుర్తి మండలాలు ఏర్పాటు కావడంతో కార్యాలయాలు తరలిపోయాయి. పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయ భవనంతోపాటు పక్కనే ఉన్న గృహ నిర్మాణ, వ్యవసాయశాఖలు, ఉపాధి హామీ కార్యాలయాల భవనాలు నిరుపయోగంగా మారాయి. ఈ భవనాలు, మండల పరిషత్ అవరణ ఖాళీ ప్రదేశం అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతర్గాంకు తరలని ఇందిరా క్రాంతి పథం కార్యాలయం, భవిత కేంద్రం మాత్రమే నడుస్తున్నాయి. ఈ సిబ్బంది సైతం బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. రోడ్డుకు దగ్గరగా కాకుండా మరోచోట నిర్మించి ఉంటే ఈ భవనాలు ఉపయోగపడేవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా స్థలం కబ్జాకు గురవకుండా పరిషత్ ప్రాంగణం సద్వినియోగమయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో రామగుండం మండల ప్రజా పరిషత్ కార్యాలయం భవనాన్ని 1991లోనిర్మించారు. కొద్ది రోజులకే ఇది శిథిలావస్థకు చేరింది. మరమ్మతులకు రూ.లక్షలు ఖర్చు చేశారు. అయినా బాగు కాలేదు. కొత్త మండలాలు ఏర్పడిన తర్వాత సైతం అంతర్గాం మండల పరిషత్ కార్యాలయాన్ని గత ఏడాది ఆగస్టు వరకు ఈ భవనంలోనే నిర్వహించారు. బ్రహ్మణపల్లిలో కోటి రూపాయలతో నిర్మించిన కొత్త భవనంలోకి కార్యాలయాన్ని తరలించారు. పరిషత్ కార్యాలయం స్థలం మొత్తం 1.13 ఎకరాలు. ఇందులో 10 గుంటలు రోడ్డు విస్తరణలో పోయింది. ముందుభాగంలో కొంతమేర కబ్జాకు గురైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధ్యలో, ముందువైపు ఖాళీ స్థలాన్ని వదిలేసి వెనుక వైపున రోడ్డుకు దగ్గరగా 2015లో రూ.37 లక్షలతో ఉపాధిహామీ, ఐకేపీ కార్యాలయాలకు, రూ.3 లక్షలతో గృహ నిర్మాణశాఖ కార్యాలయానికి నూతన భవనాలు నిర్మించారు. వీటి పక్కనే 2005లో రూ.10 లక్షలతో మండల వ్యవసాయశాఖ కార్యాలయం నూతన భవనం నిర్మించారు.

# వనరులు కొల్లగొట్టి.. ఇటుక బట్టీ

## అనుమతులు లేకున్నా యథేచ్ఛగా వ్యాపారం

ఉట్నూరు :అధికారులు ఇటువైపు దృష్టి సారించడం లేదు. ఇలాంటి ఇటుక బట్టీలు జిల్లాలో కోకొల్లాలుగా కొనసాగుతున్నాయి. ప్రకృతివనరులను కొల్లగొడుతూ ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నా అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదు. మైదాన ప్రాంతాల్లోనూ, ఏజెన్సీల్లోనూ అడ్డగోలుగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. అధికారుల తీరు అనుమానాలకు తావిస్తోంది. కొన్ని చోట్ల నేతల అండదండలతో ఇవి కొనసాగుతున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు 39 ఇటుక బట్టీలకు అనుమతి ఉండగా, 100కు పైగానే అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారు. తప్పనిసరిగా పంచాయతీ, గనులు, విద్యుత్తుశాఖల నుంచి అనుమతి తీసుకున్న తరువాతే వీటిని నిర్వహించాలి. కానీ అదెక్కడా అమలుకావడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో అనుమతులు ఇచ్చే అవకాశం లేకపోయినా అత్యధికంగా అక్కడే నిర్వహిస్తుండడం పరిస్థితికి అద్దం పడుతోంది. స్థానిక ప్రజాప్రతినిధులు అడ్డగోలుగా దండుకుంటూ అండగా నిలబడుతున్నారనే ఆరోపణలుయాన్నాయి. విద్యుత్తుశాఖ అనుమతి లేకుండా పంటల కోసం వాడాల్సిన త్రీఫేజ్ కరెంటును ఇటుక బట్టీలకు వినియోగిస్తున్నారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. ఇటుకల తయారీకి నల్లమట్టి అవసరం ఉండటంతో ప్రభుత్వానికి రాయితీ చెల్లించి తీసుకెళ్లాలి. భద్రత ప్రమాణాలు పాటిస్తున్నట్లు



సంబంధిత అధికారి నుంచి ధ్రువపత్రం పొందాలి. కూలీల డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో జమచేయాలి. వీటి తయారీకి సొంత భూమిలేని వారు నిర్వహిస్తున్న స్థలానికి లీజు తీసుకున్నట్లు ఒప్పందపత్రం తీసుకోవాలి. పని చేసే కూలీలకు మంచినీరు, మరుగుదొడ్లతో పాటు కనీస వసతులు కల్పించాలి. వారి పిల్లలకు విద్యాబోధన ఉండేట్లు ఏర్పాటు చేయాలి. ఇటుక బట్టీల తయారీలో ఈ నిబంధనలు ఏమీ పాటించడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇటుక బట్టీలను నిర్వహిస్తే సహించేది లేదు. వారిపై చర్యలు చేపడతాం. ఇటుకబట్టీల నిర్వహణకు తప్పనిసరిగా అనమతులు తీసుకోవాలి.

# వరి సాగుకే అన్నదాత మొగ్గు

ఎల్లారెడ్డిపేట:వరిసాగుపై ప్రభుత్వం ఆంక్షలను ఎత్తేయడంతో ఈసారి కూడా అన్నదాతలు వరి పంటకే ప్రాధాన్యత ఇచ్చారు. వరినాట్లు వేసే ప్రక్రియ పూర్తి కాగా రైతులు ఎరువుల యాజమాన్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని వ్యవసాయశాఖ అధి కారులు పేర్కొంటున్నారు. మోతాదుకు మించి యూరియా వాడితే ఆర్థికభారంతోపాటు పంటకు నష్టం కలుగుతుందని చెబుతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల సిఫారసు మేరకు ఎరువులను వినియోగించాలని సూచిస్తున్నారు. మెట్టప్రాంతమైన జిల్లాలో వర్షాలు పుష్కలంగా కురవడంతో నీటి వనరులు జలకళను సంతరించుకున్నాయి. రాజరాజేశ్వర, అన్నపూర్ణ, ఎగువమానేరు జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని సంతరించుకున్నాయి. వీటితోపాటు 625 చెరువుల్లో దాదాపు అన్ని చెరువులు పూర్తిగా నిండిపోయి మత్తడి పారాయి. భూగర్భజల మట్టాలు భారీగా వృద్ధిచెందాయి. జిల్లాలో వ్యవసాయానికి పెద్ద దిక్కుగా నిలుస్తున్న 47,568 బావులు, బోరుబావుల్లో పాతాళగంగ ఉబికి వచ్చింది. జనవరిలో జిల్లా సగటు భూగర్భజల మట్టం 6.43 మీటర్లగా నమోదైంది. చెరువుల నుంచి ఆయకట్టు భూములకు నీటిని వదిలారు. సాగునీరు సమృద్ధిగా లభించడంతో సాగుకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతాంగం ఎన్నో ఆశలతో యాసంగి సాగుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో మొత్తం



1,72,465 ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవగా అత్యధికంగా వరి 1,70,451 ఎకరాల్లో వేశారు. వరినాట్లు పూర్తవగా పంటల యాజమాన్య పద్ధతులను రైతులు పాటిస్తున్నారు. వల్ల వరికి కీడు తప్పా మేలేమీ ఉండదని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అవసరం మేరకే వినియోగించాలని అంటున్నారు. సరైన పద్ధతుల్లో వాడితే వరికి ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. సిఫారసు చేసిన మోతాదులోనే యూరియా వాడాలి. ఎకరం విస్తీర్ణానికి సుమారు వంద కిలోలను మూడు భాగాలుగా చేసుకొని నాట్లు వేసిన 15 రోజులకు ఒకసారి చొప్పున మూడుసార్లు పంటకు అందించాలి.

# కొత్త యాప్.. హాజరు గల్లంతు


## వేతనాలు కోల్పోతున్న ఉపాధి కూలీలు



గోదావరిఖని:హాజరుతో పాటు పనుల్లో అక్రమాలు వెలుగు చూసిన క్రమంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన యాప్ కూలీల వేతనాలపై ప్రభావం చూపుతోంది. యాప్‌ద్వారా కూలీల హాజరు గల్లంతయ్యే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లాలో కొత్తగా అమలులోకి వచ్చిన ఈ విధానంతో తాము నష్టపోతున్నామని ఉపాధి కూలీలు వాపోతున్నారు. సర్వరు సక్రమంగా రాకపోగా సమయానికి కొన్ని నిమిషాలు ఆలస్యమైనా అందులో నమోదు కావడం లేదు. ఇది వరకు రాతపూర్వకంగా వేసే హాజరు స్థానంలో ఎన్‌ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) విధానాన్ని తీసుకువచ్చారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి తీసుకువచ్చిన యాప్‌తో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది సైతం వారికి హాజరు వేయలేకపోతున్నారు. పాత విధానంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది సిబ్బంది అక్రమాలకు పాల్పడ్డారు. కూలీలు రాకున్నా వచ్చినట్లు.. పనులు చేయకున్నా చేసినట్లు నమోదు చేసుకునే అవకాశం ఉండేది. తాజాగా వచ్చిన ఎన్‌ఎంఎంఎస్ విధానం ద్వారా వాటికి అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది. పాత విధానంలో హాజరు, చేసిన పనుల వివరాలు సామాజిక తనిఖీల్లో అనేక సార్లు తప్పుగా వెలుగు చూశాయి. కొత్త యాప్ ద్వారా కూలీల చిత్రాలను పని స్థలంలోనే తీసి అంతర్జాలంలో నమోదు చేయాలి. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే యాప్ అందుబాటులో ఉంటుంది. ఈ సమయాల్లోనే కూలీల చిత్రాలు అప్‌లోడ్ చేయాలి. ఈ సమయాల్లో కూలీలు అందుబాటులో లేకపోయినా.. సర్వర్ మొరాయించినా కూలీల హాజరు నమోదు కాదు. దీంతో వారికి ఆరోజు వేతనాలు జమకావు. కొత్త విధానం ద్వారా చాలాసార్లు హాజరు పడటం లేదు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నాం. హాజరు నమోదు చేసుకునే సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా తీసుకోవడం లేదు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా ప్రత్యేక సమయంలోనే నమోదు చేసుకోవాలి. అప్పుడే ఆ రోజు చేసిన పని లెక్కలోకి వస్తుంది. ఉదయం నమోదై సాయంత్రం హాజరు పడకపోయినా రోజంతా పనిచేయనట్లే వస్తోంది. కొన్ని సాంకేతిక సమస్యలున్నాయి. కొత్త యాప్ వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో ఇబ్బందులు వస్తున్నాయి. వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వేసవి కాలం నాటికి పూర్తిస్థాయిలో సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటాం. సర్వర్ సమస్యతో పాటు పని స్థలంలో అంతర్జాలం అందుబాటులో లేకపోయినా ఇబ్బంది వస్తుంది. కింది స్థాయి సిబ్బంది నుంచి సమస్యకు సంబంధించిన పూర్తి సమాచారం తెప్పించుకుంటున్నాం. వాటిని అధిగమించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం.

# నిండా నీరు.. ముందుకు కదలని తీరు

## మరమ్మతులకు నోచుకోని ఎగువ మానేరు కాల్వలు, తూంలు



ముస్తాబాద్:ఏళ్ల తరబడి ఎగువ మానేరు జలాశయం కాల్వలో పేరుకు పోయిన తుంగ, పిచ్చి మొక్కలు తొలగించడం లేదు. అక్కడక్కడ ఉపాధి కూలీల ద్వారా పూడిక తొలగిస్తూ నామ మాత్రపు చర్యలు చేపడుతున్నారే తప్పా పూర్తిస్థాయిలో పనులు చేపట్టిన దాఖలాలు లేవు. నిధుల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా వాటికి మోక్షం కలగడం లేదు. ఎగువ మానేరులో జలకళ సంతరించుకొన్నప్పటికీ చివరి ఆయకట్టు వరకు నీరందని పరిస్థితి ఉంది. కాల్వలు, తూంల మరమ్మతులు చేపట్టాలని వేడుకొంటున్నా ఫలితం ఉండటం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంభీరావుపేట మండలం నర్మాలలో ఎగువ మానేరు జలాశయం ఉంది. దీని సామర్థ్యం 31 అడుగులు కాగా, ప్రస్తుతం 26 అడుగుల వరకు నీరు ఉంది. యాసంగి సాగు కోసం మూడు మండలాల్లోని ఆయకట్టుకు డిసెంబరు 16న ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి నీటిని విడుదల చేశారు. కుడి కాల్వ ద్వారా గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మూడు మండలాల్లోని నర్మాల, కోళ్లమద్ది, కొత్తపల్లి, లింగన్నపేట, మల్లారెడ్డిపేట, బండలింగంపల్లి, గోపాల్‌పల్లె, రాంరెడ్డిపల్లె, కొండాపూర్, గూడెం, గూడూరు, నామాపూర్, ముస్తాబాద్, పోత్గల్, తెర్లుమద్ది గ్రామాల ఆయకట్టుకు సాగునీరందుతుంది. మూడు మండలాల్లో కలిపి 13 వేలకు పైగా ఆయకట్టు ఉండగా, అత్యధికంగా ముస్తాబాద్ మండలంలోనే 8,556 ఎకరాల ఆయకట్టు ఉంది. ఎగువ మానేరు నుంచి తెర్లుమద్ది చివరి ఆయకట్టు వరకు 22 డిస్ట్రిబ్యూటర్లు ఉండగా, చిన్న చిన్న డిస్ట్రిబ్యూటర్లు దాదాపు 40 వరకు ఉన్నాయి. కాల్వల ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. కాల్వలు, తూంలు, షట్టర్లు చెడిపోయి ఏళ్లు కావస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎగువ మానేరు కాల్వలో అక్కడక్కడ ఉపాధి హామీ కూలీల ద్వారా పూడిక, పిచ్చి మొక్కలను తొలగించినప్పటికీ మరికొన్ని చోట్ల బాగా పెరిగి పోయాయి. నీరు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాగు నీరు సాఫీగా పారేందుకు కాల్వలు, తూంల మరమ్మతులు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. మాది తెర్లుమద్ది గ్రామం. ఎగువ మానేరు కాల్వ నీటిపై ఆధారపడి రెండెకరాల పొలం సాగవుతుంది. యాసంగి సాగు కోసం ఎగువమానేరు కాల్వ ద్వారా నీరు వదలారు. సంతోషంగా ఉంది. మండల కేంద్రంలోని మురుగు వచ్చి ఎగువ మానేరు కాల్వలో చేరుతుంది. దీంతో చెత్తచెదారం ఇందులో చేరి నీరు కలుషితమతుంది. కాల్వలో అక్కడక్కడ తుంగ, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి కొంత ఇబ్బంది తలెత్తుతుంది. ఏళ్ల తరబడి కాల్వలు, తూంలు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు. అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు చేసి పంట చేతికొచ్చే వరకు సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

# సహాయకులు లేక మూతపడుతున్న పశువైద్య ఉపకేంద్రాలు




కోదాడ : ప్రభుత్వం పాడి రైతులకు గేదెలను, మాంసం ఉత్పత్తి కోసం గొర్రెలు, మేకలను పలు రకాల రాయితీలతో అందిస్తోంది. కానీ వీటి సంరక్షణకు ఏర్పాట్లు చేయకపోవడంతో వందల సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల వారికి అవగాహన కొరవడటం, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం పశువులకు శాపంగా మారుతోంది. ఏడాదికి ఒక్కసారి గ్రామంలో నట్టల నివారణ శిబిరాల పేరిట రెండు రోజులు హడావుడి చేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 41 ప్రాథమిక పశు వైద్యశాలలు, 5 ప్రాంతీయ పశు వైద్యశాలలు,
42 ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 15 పశు వైద్య ఉపకేంద్రాల్లో సహాయకులు లేక వారానికి ఒక్కరోజే ఉపకేంద్రాలు తెరుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సిబ్బంది లేకపోవడంతో మూసి ఉంటున్నాయి. ప్రభుత్వం 108 తరహాలో పశువులను వైద్యశాలలకు తరలించేందుకు సంచార పశు వైద్యశాల పేరుతో 1962 టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులోకి తెచ్చింది.
దీనిపై గ్రామీణ రైతులకు అవగాహన లేదు. గ్రామీణ ప్రాంతాల్లో దీని పనితీరుపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉంది. వారంలో ఒక్కరోజు ఉపకేంద్రం తెరుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పశువులు రోగాల బారిన పడినప్పుడల్లా పక్క గ్రామాలకు తీసుకెళ్తున్నాం. గ్రామంలో పశు వైద్య సహాయకులను వెంటనే భర్తీ చేసి సేవలు ప్రారంభించాలి. గ్రామస్థులకు పశుపోషణే జీవనాధారం. జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు తమ సమస్యను మొర పెట్టుకున్నా పట్టించుకోలేదు.

# ఆరోగ్య ఉప కేంద్రాలకు మహర్దశ



మెట్‌పల్లి:నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాలకు మహర్దశ పట్టనుంది. పలు కేంద్రాలకు సొంత భవనాలు సమకూరనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలు సొంత భవనాలు లేక పంచాయతీ కార్యాలయాలు, అద్దె గదుల్లో అసౌకర్యాల మధ్య సేవలు అందిస్తుండగా కొన్ని సొంత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.హామీ ఇచ్చిన మంత్రి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని 36 ఆరోగ్య కేంద్రాల సొంత భవనాల నిర్మాణానికి రూ. 7.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైద్యసేవలు అందించ డంలో సిబ్బంది, సేవలు పొందడంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల పరిస్థితిని వివరించారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. హామీ ఇచ్చిన మంత్రి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని 36 ఆరోగ్య కేంద్రాల సొంత భవనాల నిర్మాణానికి రూ. 7.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు సమకూరడం వల్ల గ్రామాలు, పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మెట్పల్లి మండలం జగ్గాసాగర్‌లోని ఆరోగ్య ఉప కేంద్రం. ఇక్కడ సొంత భవనం లేక గ్రామ పంచాయతీలోని ఓ చిన్న గదిలో ఏర్పాటు చేశారు. పంచాయతీలో నిర్వహిస్తుండడంతో అవసరాల నిమిత్తం పంచాయతీ కార్యాలయానికి వచ్చే వారు, వైద్యం కోసం వచ్చే వారు అసౌకర్యానికి గురవుతున్నారు.

# ఇల్లెందు మున్సిపల్ చైర్మన్‌పై అసమ్మతి గళం..



కొత్తగూడెం : ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపై పలువురు కౌన్సిలర్లు అసమ్మతి గళం విప్పారు. చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తమను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. బినామీ పేర్లతో కాంట్రాక్టులు చేస్తున్నారని విమర్శించారు. ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అనుమతివ్వాలని 15 మంది కౌన్సిలర్ల సంతకాల తో పదకొండు మంది కౌన్సిలర్లు కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టర్‌ను కలిసేందుకు అధికారులు ఐదుగురిని మాత్రమే అనుమతిం చారు. కౌన్సిలర్లు ఇచ్చిన ఫిర్యాదు చెల్లదని, అవిశ్వాస తీర్మాన సమావేశం ఏర్పాటు చేయడం సాధ్యపడదని కలెక్టర్ బదులిచ్చినట్లు సమాచారం. తమ సమస్య ఏంటో కలెక్టర్ తెలుసుకునే ప్రయత్నం చేయలేదని, కనీసం దరఖాస్తు తీసుకోకుండా అగౌరపరిచారంటూ మహిళా కౌన్సిలర్లు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకుని అక్కడి నుంచి పంపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు చీమల సుజాత, పత్తి స్వప్న, కొండపల్లి సరిత, గిన్నా రపు రజిత, తోట లలిత శారద, కడగంచి పద్మ, సంద బింధు, సిలివేరు అనిత, పాబోలు స్వాతి, తార, కొక్కు నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇల్లెందు పురపాలికలో 24 వార్డులుండగా 16 మంది కౌన్సిలర్లు కలెక్టరేట్‌కు వచ్చామన్నారు. చైర్మన్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తయిన క్రమంలో చైర్మన్‌పై అసమ్మతి కౌన్సిలర్లు అవిశ్వాసానికి పూనుకోవడం చర్చనీయాంశంగా మారింది. చైర్మన్, వైస్ చైర్మన్, ఇతర కౌన్సిలర్ల మధ్య ఏడాది నుంచి జరుగుతున్న రగడ తెలిసిందే. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గతంలోనే కొంత మంది కౌన్సిలర్లు రహస్యంగా సంతకాలు సేకరించారు. రాష్ట్ర స్థాయి నాయకుల జోక్యంతో వెనక్కి తగ్గారు. భారాసలో ఉంటూనే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఏఎంసీ మాజీ చైర్మన్ హరిసింగ్‌నాయ క్‌కు ప్రీతిపాత్రులుగా ఉన్న కౌన్సిలర్లు అధికార పార్టీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాసానికి ఆమోదం తెలిపాలంటూ కలెక్టర్‌ను ఆశ్రయించటం గమనార్హం. అసమ్మతి కౌన్సిలర్లకు అధికార పార్టీలోని పెద్దల అండదండలున్నాయనే ప్రచారం జరుగుతోంది. అసమ్మతి వర్గానికి వైస్ చైర్మన్ జానీపాషా, కౌన్సిలర్ మడత రమ మద్దతు తెలపుతున్నట్లు సమాచారం. అసమ్మతి కౌన్సిలర్లు కలెక్టరేట్ నుంచి రహస్య క్యాంపునకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

# పంచాయతీలకు నిధులు.. కొనసాగుతున్న పనులు



గజ్వేల్ : ఉపాధిహామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ. 60 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు ఇటీవల జారీ చేసింది. పల్లె ప్రగతి, 15వ ఆర్థిక సంఘం నిధులు సరిపో క ఇబ్బందుల్లో ఉన్న పాలకవర్గాలకు తాజాగా మంజూరు కావడం కొంత ఊరటనిచ్చింది. గతేడాది ఇదే పథకం కింద రూ. 62 కోట్లతో చేయగా బిల్లుల చెల్లింపు ఆలస్యమైంది. మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలో 499 పంచాయతీలకు ఉపాధి పథకంలో మురుగు కాల్వలు సీసీ రోడ్ల నిమిత్తం ఏటా నిధులను విడుదల చేస్తున్నారు. కూలీల చెల్లింపులకు 40 శాతం, నిర్మాణ సామగ్రికి 60 శాతం నిధులు కేటాయిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచనతో కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న కమిటీ ప్రతిపాదనలు పంపించడంతో మంజూరు చేశారు. రహదారుల నిర్మాణంలో ఎంపీడీవో, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో హడావిడిగా చేయడంతో కొన్నిచోట్ల నాణ్యత లోపించింది. ఆర్థిక సంవత్సరం లోపు చేయకపోతే నిధులు వెనక్కి వెళతాయి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రూ. 60 కోట్లు మంజూరయ్యాయని సిద్దిపేట పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రావు చెప్పారు. దుబ్బాక పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్‌అండ్‌బీ తారు రహదారులు అక్కడక్కడా గుంతలు, కంకర తేలాయి. వాహనదారులు తిప్పలు పడుతున్నారు. పట్టణం నుంచి చేర్వాపూర్ మీదుగా హబ్షీపూర్‌కు వెళ్లే దారిపై రామసముద్రం చెరువు కట్ట వద్ద గుంతలు ఏర్పడ్డాయి. రెణ్నెల్ల క్రితం మంత్రుల పర్యటన సందర్భంగా తాత్కాలిక మరమ్మతులు చేశారు. ప్రస్తుతం మళ్లీ అదే దశకు రోడ్లు చేరాయి. దుబ్బాక నుంచి లచ్చపేటకు వెళ్లే మార్గంల పెద్దమ్మ గుడి ముం దుతారు రోడ్డుపై కంకర తేలింది. ఇటీవల దుబ్బాక ముదిరాజ్ సంఘం ప్రతినిధులు రెండుపూడ్చారు. పెద్ద చెరువు అడుగు నుంచి నీరు లీకేజీ అవుతుండటంతో రోడ్డు బురదగా మారుతోంది. దుబ్బాక నుంచి దుంపలపల్లి దారి అస్తవ్యస్తంగా తయారైంది. దుబ్బాక–ముస్తాబాద్ రెండు వరుసల రహదారి నిర్మాణానికి అతి త్వరలోనే రూ. 13 కోట్లతో పనులు ప్రారంభించనున్న ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



హుస్నాబాద్ :గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. అక్కన్నపేట మండలం చౌడుతండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని గిరిజనులు ఎన్నో ఏళ్లగా పోరాడినా ఏ ప్రభుత్వం పట్టించుకోలే దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ గిరిజన తండాలు గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ శాతాన్ని 10కి పెంచారని, దీని అమలుకు ప్రత్యేక జీవో జారీ చేశారన్నారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు కృషి చేస్తానన్నారు. కేయూ విశ్రాంత ప్రొఫెసర్ సీతారాంనాయక్ మాట్లాడుతూ ఒకే భాష, ఒకే వేషధారణతో దేశవ్యాప్తంగా 17 కోట్ల గిరిజనులు ఉన్నారు. ట్యాంక్‌బండ్‌పై సేవాలాల్, ఠానే నాయక్ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. అంతకుముందు అక్కన్నపేట నుంచి చౌడుతండా వరకు ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. బంజారాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్ జాదవ్, తెరాస రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ తిరుపతినాయక్, ఎంపీపీలు మాలోతు లక్ష్మి, లకావత్ మానస, జడ్పీటీసీ సభ్యురాలు భూక్యా మంగ, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, లంబాడా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ వనరులపై నిర్లక్ష్యం..!



కొత్తగూడ :కొత్తగూడ మండలం ఏజెన్సీలో నిక్షేప వనరులు మెండుగా నెలకొన్నాయి.. వనరుల సద్వినియోగంతో ఇక్కడి గిరిజనులకు ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో బొగ్గు, చైనాక్లే (తెల్లబంకమట్టి) నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నిక్షేపాల వినియోగంపై పాలకులు దృష్టిసారించడంపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఉపాధి అవకాశాల కోసం ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ చర్యతో ఏజెన్సీ గ్రామాల్లోని ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా పురోభివృద్ధిని పొందుతారు. పోడు వ్యవసాయం, ఇతర అటవీ ఉత్పత్తులపై ఆధారపడుతూ జీవించే ఆదివాసీలకు ఇక్కడి వనరులతో ఉపాధి మార్గాలను చూపించేందుకు అనువైన ప్రాంతంగా కొత్తగూడ, గంగారం మండలాలున్నాయి. ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలను కల్పించాలని స్థానిక ఆదివాసీలు కోరుతున్నారు. గంగారం మండలం మడగూడ గ్రామ శివారులో చైనాక్లే నిక్షేపాలు పుష్కలంగా నెలకొన్నాయి. ఈ ప్రాంతపు గిరిజనులు ఉపాధి పొందేందుకు వాగుల ప్రాంతంలో తేలిన చైనాక్లే నిక్షేపాలను తవ్వి వెలికి తీసి సున్నంరాయిగా భావించి వినియోగిస్తున్నారు. కొందరు చాలా తక్కువ ధరకు వీటిని విక్రయిస్తుండడంతో వీరి కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదు. ఇక్కడి నిక్షేపాలను పరీక్షించిన భూగర్భశాఖ అధికారులు ఇవి సున్నంరాయి కాదని నాణ్యమైన 'చైనాక్లే' నిక్షేపమని పేర్కొన్నారు. దీని ద్వారా సిరామిక్ పరిశ్రమలు నెలకొల్పవచ్చని సూచించారు. కప్పులు, సాసర్లు, గ్లాసులు, టైల్స్ లాంటి పరికరాలను ఉత్పత్తి చేయవచ్చన్నారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామాల్లోని భూగర్భంలో బొగ్గునిల్వలు ఉన్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. భూగర్భంలోని బొగ్గు నిక్షేపాలు కొన్ని ప్రాంతాల్లో భూమిపై పొర కిందనే దర్శనమిస్తున్నాయి. పూనుగొండ్ల గ్రామశివారులోని పుల్సంవాగులో వరద తీవ్రతకు కోతకు గురైనా వాగులో బొగ్గు నిల్వలు బయటపడ్డాయి. కొత్తగూడ, గంగారం మండలంలోని భూగర్భంలో బొగ్గు నిక్షేపాలున్నట్లు అధికారులు గుర్తించారు. పూనుగొండ్లవాగులోని బొగ్గునిక్షేపాలను పలువురు అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి.

### అధికారుల పనితీరుపై సభ్యుల ఆగ్రహం

ధర్మారం: అధికారుల పనితీరుపై ధర్మారం మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అధ్యక్షతన సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. మన ఊరు–మనబడి పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించినా అధికారులు పర్యవేక్షిం చడం లేదని సభ్యులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాఠశాలలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద చేపట్టిన ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేసిన బిల్లు చెల్లింపులతో పాటు, నూతనంగా అంచనాలను తయారు చేయడంలో ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మన ఊరు–మనబడి పథకం ద్వారా సాగుతున్న పనులను ఎందుకు పర్యవేక్షించడం హాజరు కావడం లేదని సభ్యులు ప్రశ్నించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**